AR
368

Acc. no. 24448 Tel. no. 1809

# ప్రజాకవులు

## (GREAT POETS OF THE PEOPLE)

Tel.
1809

DR. G. APPA RAO, M.A., Ph.D.,
*Department of Telugu*

UNIVERSITY OF MADRAS
MADRAS-5, INDIA.
1974

Tel. 1809

# ప్రజాకవులు
# (GREAT POETS OF THE PEOPLE)

★

DR. G. APPA RAO, M.A., Ph.D.,
*Department of Telugu*

**UNIVERSITY OF MADRAS**
**MADRAS-5, INDIA.**
**1974**

© University of Madras

Price Rs. 2.00

Printed at Rathnam Press, 11, Badrian Street, Madras-600001.

Acc. 24448.
Tel. 1809

## విషయసూచిక


| | | | పేజీలు |
|---|---|---|---|
| 1. | ఉపోద్ఘాతము | ... | 5 |
| 2. | వేమన్న విశ్వ సందేశము | ... | 9 |
| 3. | సర్వజ్ఞుడు - ప్రజాకవి | ... | 21 |
| 4. | ప్రత్యక్ష వేదాంతి, ప్రగతివాది వేమన్న | ... | 25 |
| 5. | అహింసా తత్త్వము - వేమన్న సర్వజ్ఞులు | ... | 29 |
| 6. | సమాజ న్యాయము - వేమన్న | ... | 35 |
| 7. | వేమన్న - వళ్లువరు | ... | 41 |
| 8. | వేమన నీతులు - విమర్శనలు | ... | 51 |

Tel. 1809

# PREFACE

This book is a collection of my articles published in the Annals of Oriental Research of the University of Madras and in other literary journals. These articles have a common theme, and are, as such, eminently fit to be published together as a book.

The Karnatak University awarded me, in 1971, the degree of Doctor of Philosophy for my thesis on "A comparative study of Vemana and Sarvajna." When I was engaged in that research work, I had to write these articles as occasion demanded. Though they contain some aspects of my research work they are really independent articles.

Vemana has been my favourite poet ever since I was a boy. The reason was the delightful brevity of his utterance and his progressive outlook. As the late Dr. C. R. Reddy has truly said, it was the great Vemana that exalted rational literary criticism to the throne of the world of Telugu letters. And there is no doubt at all that in the Kannada literary world, Sarvajna occupies a similar pre-eminent position.

A great deal of research work has been done on Vemana by scholars, literary historians and critics like Sarva Sri Vanguri, Rallapalli, Bandaru, Narla, Tekumalla and Marupuri, and they have all published their works. Before them, Campbell, Brown, Macdonald and other Western scholars wrote some critical essays on Vemana. It is needless for one to say that these books and essays have been of immense help to me in my research.

All the books that have been so far published on Vemana depict him, on the one hand, as a great social reformer, as a rationalist and as a moral teacher, and, on the other, as a mystic and a 'Yogi.' In support of this view of theirs, the authors, have quoted some verses as having been Vemana's own utterances. Rationalism and myticism cannot go together. The path of a rationalist and that of a mystic are incompatible. The same individual cannot tread both paths. On account of such conflicting views, it becomes difficult for all much more so, for the non-Telugus, to get a clear picture of the true Vemana. The present collection of articles, I am sure, will help readers understand the true philosophy of Vemana.

Two other great people's poets who like Vemana, have shown the path of human progress, are Valluvar and Sarvajna. With a view to helping the Telugu-speaking people understand the progressive outlook of these brother poets, I have included three short articles in this collection. It is very essential that we should understand and appreciate the similarities of these brother poets. Such understanding and appreciation will go a long way in bringing about linguistic amity and national integration.

I take this opportunity to express my sincere thanks to the Vice-Chancellor, Padmashri N. D. Sundaravadivelu, and the authorities of the University of Madras for kindly taking up the publication of my work.

*2nd July 1973*

DR. G. APPA RAO,
Department of Telugu,
*University of Madras.*



హేతు వాదముతో వెలసిన సూక్తులు
భావలోకమున భానూదయములు

వాస్తవ జగతికి వరప్రదాతలు
నిత్య జీవితపు నెయ్యపు పల్కులు

వేమన బోధలు వినరండీ !
మానవత్వమున మన రండీ !

Tel. 1809

# వేమన్న విశ్వ సందేశము

వేమన్న పురాణ ప్రబంధ కవులవలె బహుగ్రంథకర్త కాక పోయినను వారివలె వ్యాకరణాలంకార శాస్త్రములలో నంత ప్రవేశ మున్న వాడు కాకపోయినను, సాధారణ దేశీయ ఛందస్సులో (ఆట వెలది) సామాన్య ప్రజల భాషలో పద్య రచన చేసినను తార్కిక దృక్పథములోను మానవత్వ విలసిత గుణ విశేషముల మూలమునను ఇనిని ప్రపంచ కవులలో నొకనినిగా నెన్నవచ్చును.

మానవుని మానవత్వముంగూర్చి, అతని నైతిక సంపత్తినిగూర్చి, అతని బాధ్యతాయుత జీవితముంగూర్చి నవలలద్వారా, కథలద్వారా అనేక విధముల బహుముఖముల బోధించిన ప్రజా కవి (రచయిత) అయిన టాల్‌స్టాయితోకూడ మన వేమన్నను కొన్ని విషయములలో సరిపోల్చవచ్చును.

1809

వేమన్న కవిత్వములో దేశకాల పరిస్థితులకు లోనైన సంకుచిత విషయములకు చోటు లేదు. అతని ఉపదేశములు, విమర్శలు, నీతులు, ధర్మములు అతని కాలమునాటి మత, సాంఘిక ఆర్థిక విశేషములకు సంబంధించినవైనను వానిలో విశ్వజనీనముగ ధర్మ మిమిడియున్నది. దేశములు వేరైనను, మతములు వేరైనను, ఆర్థిక రాజకీయ వ్యవస్థలు వేరైనను మానవుని మానసికాభివృద్ధికి, అతని అభ్యుతయమునకు సంబంధించిన ధర్మములన్నియు అందరికి సమానములే.

మానవుడు శాంతితో, సుఖముగా చాలకాలము జీవించుటకు ఏమి కావలెను? ఈ ప్రశ్న ఇప్పు డుదయించినది కాదు; మానవుడు వానర రూపములో చెట్ల కొమ్మలపై, గుహలలో నివసించుచున్న రోజులలోనే ఉత్పన్నమైనది. దానిని దృష్టిలో నుంచుకొనియే యతడు మానసికముగా నభివృద్ధి గాంచుచు వచ్చెను. ఈ నాటి (అణుయుగమున)

మానవుడు ఎంత అభివృద్ధి పొందెనో వర్ణింప సాధ్యముకాదు. పాంచభౌతికమైన ఈ ప్రపంచమునే తన వశము చేసికొనినాడు. లోకాంతరమును విచ్చలవిడిగా విహరించుచున్నాడు. అతని వేగమునకు అడ్డు ఆపన్నవి లేవు. ఇంత అభివృద్ధి గాంచినను అతని మనస్సునకు శాంతి లేదు; ఆనందము లేదు. వానికి కారణమేమి? కారణము మరేమికాదు. అది అతని ఆత్మవంచన; స్వార్థ పరత్వము; ఉదాసీన భావము.

వేమన్న మానవతావాది; ప్రగతిశీలుడు; ప్రపంచమునగల పలు రకములైన మానవుల జీవితములలోని నిగూఢ రహస్యముల నెరింగిన మనస్తత్త్వ శాస్త్రజ్ఞుడు. "మనుష్యుడు వివేకవంతుడై, విచక్షణాజ్ఞానము కలిగి, తార్కిక దృష్టితో తన కర్తవ్యమును (ధర్మమును) దైనందిన జీవితములో తప్పక పాటింపవలెను. ఎట్టి పరిస్థితిలోకూడ తన మానవత్వమును, బాధ్యతను విస్మరించరాదు." అని బోధించెను. అతడొక చోట ఈ ధర్మమునుగూర్చి చెప్పిన పద్యమును చూడనగును:

"అన్యులకును వచ్చు నాపద తనదిగా
నెన్నువాఁడు భువిని నున్నవాఁడు
ఎన్ని దానిలోన నిహ పరంబులు లెస్స
గన్నవాఁడు మిగుల ఘనుఁడు వేమ!"

ఇతరులకు వచ్చు నాపద తనదిగా నెన్నునాడే ఈ లోకమున నున్నవాడు. తక్కినవారు లేనివారిక్రిందే జమ అని హృదయమునకు చురుక్కునాటునట్లు మానవుని బాధ్యతనుగూర్చి నొక్కిచెప్పెను. దానిలోకూడ ఇహపరములగూర్చి సారవిచారము చేయునాడు మిగుల ఘనుడనెను. ఈ నాల్గు పాదములలో గల గంభీర భావము మానవత్వముగల ప్రగతిశీలురకు బాగుగా అర్థమగును. మానవుడు ఈ ధర్మమును పాటించనినాడు అతని సమస్యలేవియు, ఎప్పటికి పరిష్కారములు కావు. అతని మనస్సుకు నిజమైన శాంతి, ఆనందము నుండవు.

Tel. 1809



"ఎవరి కర్మ వారిది. వారి కర్మమునకు మన మేమి చేయగలము? అది వారి పూర్వ జన్మ కర్మఫలము. దైవకృప ఎట్లుండిన అట్లు జరుగును. ఇంతకును మానవ సమస్య ఎప్పటికి పరిష్కారము కాదు. ఒక సమస్య పరిష్కరింపబడిన ఇంకొక సమస్య తలయెత్తును. ఒకరిని బాగుచేయుటకుగాని, పాడుచేయుటగాని మన చేతిలోనేమున్నవి?" అను వేదాంతులు మన సమాజములో లెక్కకు మీరి యున్నారు. ఇరుగు పొరుగు ఇండ్లలో దొంగ దూరినచో కండ్లార చూచుచుకూడ అది వారి దురదృష్టమని ఊరకున్న మహానుభావులు కూడ కొంతమంది లేకపోలేదు. ఈ మహా వ్యక్తులు మానవ సమాజములో నేతరగతికి చెందిన వారో చెప్పనలవి కాదు.

వేమన్న ఈ విధమైన కర్మ సిద్ధాంతములకు పరమ శత్రువుగను, మానవ సృజనాత్మక శక్తిలో నమ్మకము గల గొప్ప ఆశావాదిగను అగుపించుచున్నాడు:

"భూమిలోన పుట్టు భూసారమెల్లను
తనువులోన పుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన పుట్టు సర్వంబు తానౌను.

మానవుని మనుగడకు సంబంధించిన సమస్త వస్తువులు భూమిలోనే పుట్టును. సర్వతత్త్వములు తనువులోనుండే వచ్చును. మానవుని శ్రమలోనే సర్వము పుట్టును అని చెప్పెను.*

మానవుని వానర జీవితమునుండి ఈనాటివరకు జరిగిన మహాయుగ పరంపరలో అతడే విధముగ, ఎన్ని విధములుగ మానసికాభివృద్ధి పొందుచు వచ్చెనో మనకు మానవ చరిత్రయే చెప్పుచున్నది. ప్రపంచములో సంభవించిన అనేక విధములైన విప్లవములకు, బహుముఖ విజ్ఞా

---

* Campbell మహాశయుడు వేమన్న మతమునుగూర్చి ఈ విధముగా చెప్పెను.

He recognises the distinction between the Supreme spirit and the individual self, and assigns to the human will a place and an importance which prevent him from considering men more puppets in the hands of some superior power.

Campbell - Vemana Through Western Eyes - V. N. Narla, p. 64.

Tel. 1809



నాభివృద్ధికి మానవుని ప్రయత్నమే కారణమని వేరే చెప్పనవసరము లేదు కదా? ప్రయత్నశీలి, కార్యసాధన కుశలుడునైన మానవుడు తన బాధ్యతను విస్మరించరాదు. మానవాభ్యుదయమునకై అతడు సదా పాటుపడవలెను. సంఘమున గల మంచి చెడ్డలతో నతనికి సంబంధమున్నది. ప్రకృతిలోగల సమస్త శక్తులు ఏ విధముగ తమ తమ క్రమవిధానములు, పరిధులు దాటుటలేదో ఆ విధముగనే మానవుడు నీతిని, నియమములను తప్పరాదు. బాధ్యత అన్నవి మానవునకు ఉత్తమోత్తమమైన ధర్మము. ఉత్తమ సంఘ జీవితమునకు ఇది ప్రాణప్రదమైనది.

పరస్త్రీపట్ల తనకు చెడ్డ దృష్టి కల్గిన తన స్త్రీపట్ల ఇతరులకు అదే దృష్టి కలుగుటలో తప్పు లేదుకదా? పరుల ధనమును అపహరింప దలచిన తన ధనము ఇతరులు అపహరించుటలో దోషము లేదుకదా? సర్వ విధముల తనవలె ఇతరులను చూడవలెను. ఇతరుల కష్టములు తన కష్టములుగా, ఇతరుల ఆనందము తన ఆనందముగా భావించువాడే ఉత్తమ మానవుడు. నిర్మలమైన మనస్సు, బాధ్యతాయుత జీవితము, స్వార్థరహిత దృష్టి మానవుని పరిపూర్ణుని చేయును. తక్కిన సంఘ ధర్మములు వీనిలో లీనమగును.

అంతియేగాని మానవుడు ధర్మ జీవితమును గడుపుటకు వివిధ విధముల వ్యాఖ్యానములు చేయు ధర్మశాస్త్రముల నాశ్రయించిన ప్రయోజనము లేదు. ఒక చోట చెప్పిన ధర్మములను నీతులను ఇంకొకచోట ఖండించు నీతిశాస్త్రములు సదా వల్లించిన సుంతైన ప్రయోజనము లేదు.

ధర్మమునకు, న్యాయమునకు జన్మస్థానము మానవుని హృదయాంతరాళము కాని ధర్మశాస్త్రములు కావు. మానవాభివృద్ధికి ఏ ధర్మము తోడ్పడునో అదే ఉత్తమోత్తమమైన ధర్మము. అదే గొప్ప నీతి.*

* 'ప్రభవార్థాయ భూతానాం ధర్మ ప్రవచనం కృతమ్,
యః స్వాత్ ప్రభవ సంయుక్తః సధర్మ ఇతి నిశ్చయః'

ప్రాణికోటి పురోభివృద్ధికి ధర్మ ముద్దేశింపబడినది. ఆ పురోభివృద్ధికి ఏది తోడ్పడునో అదే ధర్మ మని దీని భావము.
—మహాభారతము.



సంఘమునకు హాని చేయునది ఏ ధర్మశాస్త్రములోనిదైనను అది అధర్మమనియే చెప్పవలెను.

మన దేశమున ధర్మశాస్త్రములకు, నీతి కావ్యములకు ఏవిధమైన లోటు లేదు. ఈనాడుకూడ సుభాషిత గ్రంథములు విరివిగా పుట్టుచునే యున్నవి. పదముల మార్పులో, అర్థము చెప్పువిధములో కొంచెము భేద మున్నను అన్ని నీతి వాక్యములలోని నీతి, ధర్మము ఒక్కటే.

వేమన్న ఈ ధర్మములనే, ఈ నీతులనే బోధించినను వీనిలో నొక ప్రత్యేకత ఉన్నది. ఈతని ధర్మములు, నీతులు విమర్శలు హేతువాద విలసితములు. వాస్తవమునకు పట్టుకొమ్మలు. శాస్త్ర దృష్టితో వీనిని మనము బాగుగా అర్థముచేసికొనగలము. ఉదాహరణమునకు ఇతడు "సత్యం వద" అను ధర్మమునుగూర్చి చెప్పిన పద్యమును పరికింతము:

"నిజములాడువాని నిందించు జగమెల్ల
నిజములాడరాదు నీచుతోను
నిజమహాత్ముఁగూడ నిజమాడవలయురా"

నిజము పలుకువానిని ఈ లోకము నిందించును. (యదార్థవాది బహుజన విరోధి కదా?) ముఖ్యముగా నీచ లోకము! అందువలన నీచులతో నిజము చెప్పరాదు. నిజ మహాత్ముని కలిసికొనునప్పుడు మాత్రము అబద్ధ మెంతమాత్రము చెప్పరాదు. అని బోధించెను. వేమన్న నీచులతో నిజముచెప్పరాదని గట్టిగా శాసించినట్లు మనము భావింపకూడదు.

చాదస్తముగా మాత్రము "సత్యం వద ధర్మం చర" అను ధర్మములు నీచుల విషయమై చూపింపనవసరము లేదు. సత్య, ధర్మములను సందర్భానుసారముగ పాటింపవలెను. తమిళ మహాకవి వల్లువరుకూడ ఈ లౌకిక ధర్మమునే ఒక చోట చెప్పియుండెను.*

* కురళ్ 714 చూడుడు.

వేమన నీతి కావ్యములోని లౌకికధర్మము విలువ యెంత ఉత్కృష్టమైనదో చూడనగును. వేమన విశేషలోకానుభవము గల ప్రత్యక్ష వేదాంతి అని వీనినిబట్టి తెలిసికొనవచ్చును. సత్య హరిశ్చంద్రుని కథలో ప్రగాఢ విశ్వాస మున్న వారికి వేమన సత్యమునుగూర్చి చెప్పిన మాటలు అంత రుచించక పోవచ్చును. కీ॥ శే॥ డా. కట్టమంచి రామలింగా రెడ్డిగారు చెప్పినట్లు " వేమన తనకు ధర్మ సందేహము కల్గుతరి తనకు నైజమగు బుద్ధి విశేషమునేగాని విపరీత వ్యాఖ్యానములకుబోవు ధర్మశాస్త్రముల నాశ్రయింపడు. కారణ విమర్శ శక్తికి పట్టాభిషేకము చేసిన మహాత్ముడాయన " ఈ మాటలలో రవంతైన అతిశయోక్తి లేదు.

వేమన ఒక చోట దాన ధర్మములలోని ధర్మ తత్త్వమును గూర్చి చెప్పిన కొన్నిమాటలు అతని ప్రగతిశీల దృక్పథమునకు చక్కని ప్రతిబింబములై వెలయుచున్నవి.

" దోసకారియైన దూసరికాఁడైన
పగతుఁడైన వేద బాహ్యుఁడైన
పట్టిలేని పేదవాని కీఁదగు నీవి
ధనికునకు నొసంగదగదు వేమ "

వేమనకాలమునాటి తెలుగు సమాజము ధనిక దరిద్రవ్యత్యాసముతో నిండియుండెను. పేదలు ధనవంతుల దయా దాక్షిణ్యముల మీద ఆధారపడి యుండెడివారు. ధనవంతులు, వారి గురువులు, పురోహితుల సలహాపైని దానధర్మములు చేయుచుండెడివారు. ఆ దాన ధర్మములు గ్రహించెడివారు సాధారణముగ బ్రాహ్మణులై యుండెడివారు. వారిలో కూడ కొన్ని శాఖలు వారు (నంబి మొ॥) మాత్రమే! పోనీ వారిలో నైన పేదవారు పొందుట లేదు. ఆ దాన గృహీతల కలిమి లేములతో ధనవంతులకు సంబంధము లేదు. బ్రాహ్మణులకు దానము చేయుటయే ఆ నాటి పాత్ర దానము. బ్రాహ్మణులకు భోజనములు పెట్టుటయే ఆనాటి ధర్మ కార్యము. ఆ దాన ధర్మములు కూడ ధనవంతులు



ఆత్మ వంచనతో గొప్పకు చేయుచుండిరి. దాన గృహీతలు కూడ ఆత్మ వంచకులే. ఆత్మ వంచనతో ఆశీర్వాదములు చేయుదురు. ఈ తమాషా ఈనాడు కూడ మనము చూచుచుందుము. విచక్షణా దృష్టితో మంచి హృదయములతో దాన ధర్మములు చేసిన ఉదారులు మన సంఘములో చాల అరుదు.

1809

వేమన్న హృదయములో వంచనకు చోటు లేదు. ఇతడు గొప్ప మానవతావాది; నిరుపేదల పక్షపాతి. ధనవంతుల దానధర్మముల లోని రహస్యములను బాగుగా అర్థము చేసికొనెను. తిండికి లేక మలమల మాడుచున్న డబ్బులేని పేదవారికి దానము చేయుడని ధన వంతులను గోరెను. ఆ డబ్బులేని పేదవారు దోషకారులైన, దుష్టులైన, విరోధులైన, సమాజములో తక్కువవారిగా చూడబడుచున్న, చండాలురైనను నరే! వారికి తప్పక సహాయపడవలెను. పేదరికమునకు జాతి, కుల, మతములకు సంబంధము లేదు. మీరు చూపుచున్న ప్రేమ వ్యక్తులపై కాదు. వారి పేదరికముపైని, ధనవంతులు ఏ కులమునకు చెందినవారైనను ఏ శాఖకు సంబంధించినను వారు దానార్హులు కారు అని నొక్కి వక్కాణించెను. డబ్బులేని పేదవారికి దానముచేసి వారి ప్రాణములను కాపాడుడు అని చెప్పుటలో వేమన మనస్తత్త్వము మన కవగత మగుచున్నది.

మనుష్యుడు ఎక్కువకాలము సుఖముగా శాంతితో బ్రతుకుటకు పుట్టెను గాని " జాతస్య మరణం ధ్రువం " అని అచిరకాలములో చని పోవుటకు పుట్ట లేదు. చావు మనుష్యునకు తథ్యము. అది యెప్పుడు వచ్చునో చెప్పలేము. అట్లని దానిం గూర్చి సదా ఆలోచించి, అది రాక పూర్వమే చనిపోవుట యెందులకు? ఇటువంటి ఆలోచన ముందు పెట్టుకొని యుండిన మనుష్యుడు ఈ ప్రపంచములో ఏమి చేయగలిగియుండెడి వాడు? విజ్ఞాన శాస్త్ర మీ విధముగా అభివృద్ధి గాంచియుండెడిదా? ఇన్ని సంస్కరణలు వచ్చియుండెడివా? మానవుడు ఎన్నియో శ్రమలు

పడి సాధించిన జీవ వస్తువు అతడు సుఖముగా ప్రశాంతముగా జీవించుటకే కదా ? దీనిని మరచిపోకుండ, కలిగినవారు కరుణా పూరిత హృదయులై తిండికి లేక చనిపోవు స్థితిలో నున్న నిరుపేద ప్రజలపై జాలి గలిగి వారి ప్రాణములను నిలువ పెట్టుడు.

"జీవి పోకముందె జీవ వస్తువు లిచ్చి
జీవి నిలువ నలయు జీవనముగ
జీవి తొలగ వెనుక జీవ వస్తువు లేల ?

జీవి పోకముందే మీ వద్దనున్న జీవ వస్తువు లిచ్చి జీవిని నిలువుడు. జీవి పోయిన పిమ్మట మీవద్ద నున్న జీవ వస్తువు లెందులకు ? ఎవరికోసము ? ఆలోచించుడు ! మానవత్వమును పెంపొందింపజేసికొనుడు. అని కలవారి హృదయములు కరుగునట్లు ఉద్బోధించెను.

ఇదే ఈ నాటి విశ్వమానవ లోకము ఎదుర్కొనుచున్న ముఖ్యాతి ముఖ్యమైన మానవ సమస్య. మానవుడు సృష్టించుకొనిన అశేష భౌతిక సంపద అందరి కొరకే గాని కొందరి కొరకు కాదు. "ఈ విషయము ప్రతి వ్యక్తియు గ్రహించవలెను."

"సర్వేజనాః సుఖినో భవంతు" అని కదా మన ఆప్తవాక్యము ! ఇదే వేమనార్యుడు విశ్వమానవ లోకమున కిచ్చిన దివ్య సందేశము.

Acc. 24448. Tel. 1809

సర్వజ్ఞుండని గేలిచేసినా
సర్వజ్ఞుండై వెలసినవాడు
ప్రగతిశీలుడై ప్రజ్ఞాన్వితుడై
ప్రజా క్షేమమే పరమార్థంబని
పవిత్ర జీవిత పథమును చూపిన
వరకవి శేఖరు భవ్యబోధలూ
వీనుల విందుగ వినరండీ !
మానవత్వమున మనరండీ !

# సర్వజ్ఞుడు - ప్రజాకవి

తెలుగున వేమన్నవలె కన్నడ సాహిత్య ప్రపంచమున సర్వజ్ఞుడు గొప్ప ప్రగతిశీలియైన ప్రజాకవి. కన్నడదేశమున ఈతనిపేరు వినని వారు గాని, అక్షరాస్యులలో ఈతని వచనములు చదువని వారు గాని లేరని చెప్పుటలో సవంతైన అతిశయోక్తి ఉండదు. పండితుడు. పామరుడు, కార్మికుడు, కర్షకుడు, అను భేదము లేకుండ అందరి రసనాగ్రములందు ఈ మహావ్యక్తి వచనములు నృత్యము సేయుచుండును. సామాన్య మానవుని దైనందిన జీవితమునకు సంబంధించిన అనేక సమస్యలకు ఈతని వచనములు పరిష్కార మార్గము చూపు భవ్య సూత్రములు.

సర్వజ్ఞుడు గొప్ప తార్కికుడు. ఈతని లోకజ్ఞాన మపారము. వంచనకు, ఉదాసీనతకు ఇతని హృదయములో చోటు లేదు. ఇతడు మానవుని ప్రతి సమస్యను తన సమస్యగా తీసికొని, దాని పరిష్కార మార్గము నన్వేషించు ప్రత్యక్షవేదాంతి. ప్రజా జీవితములో ఇతడు ప్రవేశింపని చోటుగాని, ఎరుగని రహస్యములు గాని, ఆలోచించని కష్టసుఖములు గాని, లేవని చెప్పవచ్చును. ఈ విషయమున సర్వజ్ఞ నామధేయము ఈ ప్రజాకవికి సర్వవిధముల తగియున్నది.

జాతి, కుల, మత, రహితసహకారసంఘ నిర్మాణము (Voluntary Co-operative socialism) ఇతని జీవితాశయమని ఇతని వచనములే మనకు చెప్పక చెప్పుచున్నవి. ఇతడు మూఢవిశ్వాసములను, మూర్తి పూజలను ఖండించెను. జ్ఞాన భక్తియే మోక్షసాధనమని అనేక విధముల ప్రజలకు బోధించెను.[1] సత్యవ్రతులై దయా దాక్షిణ్యాది గుణ

---

(1) తన్న శివ లింగవను<br>కల్లు కల్లనె ఒట్టి<br>కల్లు గుండిన మేలె } మొదలగు ఇతని వచనములు చూడుడు.

విశేషములతో విచక్షణా జ్ఞానమును, వివేచనాశక్తిని పెంపొంద జేసి కొనుడని వారిని అడుగడుగున కోరెను. ఇతని బోధలు, ఉపదేశములు హేతువాద విలసితములై భావుకుల మస్తిష్కమునకు మంచి విందు నొసగి, పరిపూర్ణానందమును కలుగజేయును. కులగోత్రములగూర్చి ఈ ప్రగతి శీలుడు ఒకచోట చెప్పిన ఈ వచనములే ఇందుకు చక్కని నిదర్శనము.

"నడెవుదొందె భూమి కుడివుదొందె నీరు
సుడువగ్ని యొందె ఇరుతిరలు
కులగోత్ర నడువె యత్తణదు సర్వజ్ఞ"

"అవయవగళెల్లరిగె సమవాగి యిరుతిరలు
భవి భక్త, శ్వపచ శూద్ర వివరింతెంబ
కవన వెత్తణదు సర్వజ్ఞ"

"జాతిహీనన మనెయ జ్యోతి తా హీనవె?
జాతి విజాతి యెన బేడ
దేవ నొలిదాతనె జాత సర్వజ్ఞ"

ఒక భూమిపై నడిచి, ఒక నీటినే త్రాగి, ఒక అగ్నిలోనే అందరు కాలి పోవు చుండగ ఇంక కులగోత్రముల గొప్పవెక్కడిది?

అందరు మానవుల అవయవములన్నియు సమానముగా నుండ, ఇతడు భవి, అతడు భక్తుడు, ఇతడు శ్వపచుడు, అతడు శూద్రుడు-అను భేదమెక్కడినుండి వచ్చినది?



జాతిహీను నింట వెలసిన జ్యోతి తా హీన మగునే? జాతి, విజాతి, అని యనవద్దు దేవునకు ప్రియుడైనవాడే ఉత్తమ జాతికి చెందినవాడు.'

దైవ సృష్టిలో మానవులందరు సమానులే. ఒకరు ఎక్కువ, ఇంకొకరు తక్కువ అని చెప్పుటగాని, నాది పెద్దకులము, వారిది చిన్న కులము అనుటగాని మిక్కిలి అవివేకము.

ఈ ప్రకృతిలో గల సమస్త శక్తులు అందరిపట్ల సమానముగనే పనిచేయును. వానికి పాక్షికదృష్టిలేదు. ఎందులకో ఈ మూర్ఖ ప్రజలు వ్యత్యాసములతో సతమతమై పోవుచున్నారు. దయా దాక్షిణ్యాది గుణవిశేషములు కలిగి, జాతి, మత, కుల భేదములు లేని వారై, బాధ్యతాయుత నైతిక జీవన సంపత్తితో నొప్పిన మానవోత్త ములే దేవున కత్యంత ప్రియులైన వారు. అటువంటి మహావ్యక్తులు ప్రస్తుతవర్ణాశ్రమ ధర్మముల ప్రకారముగా ఏర్పడిన హీనజాతిలో పుట్టి నను వారి మహనీయతకు ఏ విధమైన న్యూనత రాదు. అని సర్వజ్ఞుడు కరుడుగట్టిన కులగోత్ర సంకుచిత దృష్టిపై తన హేతువాద వజ్రాయుధ మును ప్రయోగించెను.

సర్వజ్ఞుడు నైతికమైన విలువలను గూర్చి, సత్యవ్రత దాన ధర్మ ముల గూర్చి ప్రాస్తావికముగా అనేక విధముల ప్రజలకు బోధించెను. అవన్నియు అటుండ, ఈతడు లౌకిక ధర్మములను గూర్చి చెప్పిన కొన్ని వచనములు అత్యంత మనోహరములై యున్నవి.

'మానవుడు తన నీతినియమములకు భంగము వాటిల్లని విధ మున, కపటులు, మూర్ఖులు నగు వారి నడుమ, దంతముల నడుమ నాలుక వలె బహుజాగ్రత్తగా వ్యవహరింపవలెను. (దంత పంక్తియ నడువె ఎంతిప్పుదదు జిహ్వె). ఒక్కొకతరి మూర్ఖులను బోధించుట

ఎవరికిని శక్యముకాదు. అట్టిసమయమున ఆత్మవంచన చేయుచున్నామే అను బాధ అవసరములేదు. ఆమూర్ఖులు చెప్పినదానికంతయు ఊకొట్టుటయే ఉత్తమ మనెను.

“ నెలవన్ను ముగిలన్ను హొలివరుం ఒందరన
హొలివరు హొలివరెన బేకు
మూర్ఖనలి కలహ బేడెంద సర్వజ్ఞ ! ”

ఈ భూమిని, ఆకాశమునుచేర్చి కుట్టగలవా రున్నారనిన అదెట్లసాధ్యమగునని యనక “ కుట్టగలరు, కుట్టగలరు ” అని చెప్పవలెను. మూర్ఖులతో కలహమే కూడదు. (మూర్ఖను...అందండె, అన్ని) అని నొక్కి వక్కాణించెను[2].

“ కండంతెహేళిదరె। కెండవాగువరు భూ
మండలదొళగె కండితవ నాడు వర।
కండిహుదె కష్టసర్వజ్ఞ ! ”

‘ లోకములో జనులు నిజము చెప్పినవారిని చూచినవెంటనే నిప్పువలె మండిపడుదురు. (యథార్థవాది బహుజనవిరోధికదా !) కాని అటువంటి ఖండిత వాదులను ఈ లోకమున కనుగొనుటయే కష్ట[3]’మని చెప్పెను.

‘ ఇటువంటి లౌకిక జ్ఞానము లేనినాడు మానవుడు ఈ లోకములో మెలగుట చాల కష్టము. మానవుడు ప్రతి విషయమందును విచక్షణాజ్ఞానము కలవాడై మెలగవలెను. మంచితనము, మహనీయత, మాన

2. ‘ మూర్ఖుల మూర్ఖత మాన్ప వచ్చునే ? ’ — భర్తృహరి

3. ‘ నిజము పల్కువాని నిందించు జగమెల్ల ’ - అను వేమనపద్యమున కిది చక్కని ప్రతిబింబ మనదగును.



వత్వము ఉండిన చాలును. అతని హృదయము సమస్త ధర్మములకు పీఠభూమి యగు ’నని బోధించెను.

సర్వజ్ఞునిలోని ఈ మహత్తర గుణ విశేషము లన్నియు అటుండ, ఇత డభిలషించిన ‘ నిరాడంబర ప్రశాంత గ్రామీణ జీవిత ’ మెట్టిదో కొంచెము తెలిసికొందము. ఇతడు వెచ్చని ఇల్లు, వెచ్చమునకు ధనము, రెండెద్దులు, ఐదుగురు కొడుకులు, ఎల్లప్పుడు పాలిచ్చు ఆవు, వెనుదీయక పనిచేయు కోడండ్రు, ఒక ముసలి అవ్వ, మనస్సెరిగి మెలగు గుణవతియైన భార్య ఉండిన చాలు ననెను. స్వర్గమునకే చిచ్చు పెట్టవచ్చునని చెప్పెను. ఇది యథార్థమే కదా ? సామాన్యుడగు రైతు కుటుంబము సుఖముగా, ప్రశాంతముగా జీవించుటకు ఇంతకంటె ఏమి కావలెను ? దీనినిబట్టి సర్వజ్ఞుడు తృప్తితో నొప్పిన స్వభావము కలవాడని సుస్పష్టమగుచున్నది.

సర్వజ్ఞుని కాలమున గ్రామీణ కుటుంబ వ్యవస్థ ఏవిధముగా ఉండెడిదో ఈ వచనములనుబట్టి మనము తెలిసికొనుచున్నాము. ఆనాడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ సర్వసాధారణమైనది. రైతు కుటుంబములోని వారందరు (ఆబాలగోపాలము) బాధ్యతతో వ్యవహరించి శ్రమించుచు, కల్ల కపటములేని జీవితమును గడుపుచుండెడివారు. గ్రామములోనున్న వివిధవృత్తులకు చెందినవారు కూడ శ్రమమీద ఆధారపడి పరస్పర సహకార భావముతో మెలగుచుండిరి. స్వయంసమృద్ధితో ఆనాటి పల్లెలు శోభాయమానములుగా ఉండెడివి. శ్రమమీద ఆధారపడి జీవించుట యనునది సమాజవాద సిద్ధాంతములలో అత్యంత ముఖ్యమైనది. అటువంటి వ్యవస్థతో ఒప్పిన గృహములు ఆనందనిలయములై, అలరారునని సర్వజ్ఞుని అభిప్రాయము. ఈ యాదర్శ కుటుంబ వ్యవస్థ ఇతని కాలమున అచ్చటచ్చట కొంచెము సడలియున్నట్లుకూడ ఈ వచనముల బట్టి మన మూహింప వచ్చును. దాని పునరుద్ధరణమే సర్వజ్ఞుని

ధ్యేయము. ఇతడు కూడ నూటికి నూరుపాళ్ళు వేమన్నవలె గ్రామీణుడని వేర చెప్పనవసరము లేదుకదా ?

కవి సృష్టికర్తతో సమానుడు, కవి ఋషి తుల్యుడు. కవి సంఘ సంస్కర్త. ఉత్తమ విమర్శకుడు, గొప్ప బోధకుడు, మహావిష్ణువవలె సర్వాంతర్యామి. మానవజీవితములో నితనికి సంబంధములేని విషయము లేదు. అందుకు మన ప్రజాకవి సర్వజ్ఞుడే చక్కని నిదర్శనము. ఈ మహావ్యక్తినిగన్న కన్నడ భాషామాత సర్వవిధముల ధన్యురాలు.

Tel. 1809

# ప్రత్యక్ష వేదాంతి - ప్రగతివాది వేమన్న

వేమన్న వీరశైవ మత వాతావరణములో పుట్టి, సంసార సుఖ దుఃఖము లన్నియు ననుభవించి, రసవాద సంబంధమువలన శివయోగుల సహవాసముతో విరక్తుడై, హఠ యోగమును సాధించి, ఆ తరువాత రాజయోగియై హరిహరాది సగుణోపాసకుడై, బ్రహ్మసాయుజ్య రూపమగు అద్వైతానందము ననుభవించి జీవన్ముక్తుడైనట్లు వేమన్న గూర్చి వ్రాసిన సర్వశ్రీ వంగూరి సుబ్బారావు, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ మొదలగు వారు ఊహించిరి. వారి యూహల ననుసరించి మరి కొంతమంది పండితులు, చరిత్ర పరిశోధకులుకూడ ఇతనిని యోగిగనే చిత్రించుచు వచ్చిరి తుదకు నవీనులైన శ్రీనార్లకూడ చిన్న చిన్న మార్పులతో ఆత్రోవనే పయనించిరి. ఇతనికి దిగంబర వేషమునుకూడ తగిలించిరి. ఇతని గూర్చి వ్రాసిన ప్రతి పుస్తకముమీద ఆ దిగంబర చిత్రమును దానితోకూడ ఒక పద్యమును* చేర్చుట పరిపాటై పోయినది. చివరకు వేమన్న పేర ఒక మత సంప్రదాయముకూడ యేర్పడినది. శ్రీ వేమూరి విశ్వనాథ శర్మ వంటివారు ఇతనిని మాంత్రికుడని చెప్పుట కూడ కద్దు.

వేమన్న విషయము ఇట్లగుటకు కారణము ఇతని పద్యములలో ఇతరుల పద్యములు అసంఖ్యాముగా చేరుటయే యని వేరచెప్పనవసరము లేదు. దీనికితోడు కొంచెమైనను చరిత్రజ్ఞానములేని శ్రీ పూర్ణయాచార్యుల వంటి వేమన భక్తులు కొందరు ఇతనిని రాజు తమ్ముని గను, వేశ్యా లోలునిగను సృష్టించిన కథలు కొన్ని. అదియుగాక మన పండిత లోకమున మొదటినుండి చాలమందికి కొన్ని విశ్వాసము లున్నవి. అవ

---

* తల్లి గర్భమందుఁదాఁ బుట్టినప్పుడు
మొదట బట్ట లేదు తుదను లేదు ;
నడుమ బట్ట గట్ట నగుఁబాటు కాదొకో ॥

న్నియు మహాపురుషుడు, గొప్పకవి అన్నవానిలో నుండి తీరవలెను. లేని పక్షమున వారి మనస్సుకు శాంతి యుండదు.

మహా పురుషుడు కాలజ్ఞానియై యుండవలెను. రసవాదములో నతనికి ప్రవేశ ముండవలెను. అమానుష శక్తులు కొన్ని అతని వెనుక నుండి సహాయపడి అతనిని గొప్ప వ్యక్తిగా చేసియుండవలెను. దేవతా సాక్షాత్కారములు చాల అవసరము. చివరకు కొంచెము మర్మ కవిత్వపు వాసనకూడ తగిలించుచుందురు. ఈ శక్తులలో కొన్ని కాళిదాస మహాకవి యంతవానికి కూడ తగిలించిరి. వెనుక నుండి కాళియే యంతయు చేసినదనిరి. అంతయు కాళీ మహిమయేయైన కాళిదాసుని ఘనత యేమున్నది ?

మానవుడు తన శక్తిపై నమ్మకము కలిగియుండని నాడు తానె ప్పటికి గొప్పవాడు కాలేడు. తన యభివృద్ధికి తన తీవ్ర కృషియే కారణ మని నమ్మిన నాడే అతడు పురోగమించగలడు. ఈనాటి మానవుని యభివృద్ధియే వానికి ప్రబల నిదర్శనము. "మన చేతిలో నేమియు లేదు. ఇచ్చిన వాడు పుచ్చుకున్నవాడు ఆ పరమేశ్వరుడే. అంతయు పరమేశ్వరుడే వెనుక నుండి చేయుచున్నాడు. మనము నిమిత్తమాత్రు లము" అని శుష్క వేదాంతము చెప్పుచు కాలమును వెళ్లబుచ్చుచున్న ఆత్మశక్తి శూన్యులకు ఆ దేవతా శక్తులే శరణ్యము.

మానవుని సృజనాత్మక శక్తిని కించపరచు కర్మ సిద్ధాంతములను నమ్మిన వేదాంతపుంగవులే వేమన్న పద్యములను సుమారు ఐదు వేల వరకు పెంచివేసిరి. ఇంకను హనుమంతుని తోకవలె సంఖ్య పెరుగు చునేయున్నది. పెంచిన వారి నభినందించుచు పండిత ప్రకాండులు కొంతమంది పీఠికలను వ్రాయుచునే యున్నారు.



"నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకురాళ్లు తట్టెడేల ?
చదువ బద్యమరయఁ జాలదా యొకటైన

అని చెప్పిన మితభాషి వేమన్న అని బాగుగా తెలిసియుకూడ శ్రీ అనంతకృష్ణ శర్మగారంత పండితులు, "వ్రాలకందక వేల సంఖ్యగా పద్యములు చెప్పిన వాడు" అనిరి. దీనికేమి చెప్పవలెను ? అందు వలననే ఆంధ్రేతరులకు నిజమైన వేమన్న యెవరో తెలిసికొనుటకు వీలులేని స్థితి యేర్పడినది. ఈ చిక్కు సమస్యను పరిష్కరించుటకు సహృదయులైన పండితులు గట్టి కృషిచేయవలెనని నా మనవి.

ఇక అసలు విషయమునకు వత్తము. వేమన్న మత మేది? అతని జీవితాశయ మేది ? మొదలగు విషయములు తెలిసికొనుటకు మన మిప్పుడు ప్రయత్నించవలెను. దీనిని గూర్చి తెలిసికొనుటకు సరియైన మార్గములున్నవా? అని ఆలోచించగా ఒకే ఒక మార్గము గోచరిం చును. భాష, భావములు, లోకోక్తులు, ఛందస్సు, పదముల విరుపులు మొదలగు లక్షణములను బట్టి అన్ని విధములైన సిద్ధాంతములకు, విశ్వా సములకు చెందిన పండితుల చేత అవి వేమన్న పద్యములని కచ్చితముగా చెప్పబడిన పద్యములు కొన్నికలవు. వానిని ముందిడికొని వానిలోని భావములను తీసికొని అతని మతమును, జీవితాశయమును మనము నిర్ణయింపవచ్చును. ఇదొక్కటే ప్రస్తుతమార్గము.

వేమన్న మానవుని సృజనాత్మక శక్తిలో నమ్మకమున్న ప్రత్యక్ష వేదాంతిగను, ప్రగతి శీలుడుగను, మానవతావాదిగను అగుపించు చున్నాడు. ఇతడు అసలు సిసలైన రైతు కుటుంబమునకు చెందిన వాడగుటచేత శ్రమపడి జీవించుట ఉత్తమ జీవనమని భావించిన వాడు కష్టించి, పరిశ్రమించి ప్రశాంతముగా జీవించుడని ప్రజలను పదే పదే కోరెను. "క్రమములోన బుట్టు సర్వంబు దానౌను" అనెను.

జీవుడే దేవుడు. జీవులను సంతృప్తిపరచుటయే దేవుని సంతృప్తి పరచుట. రాళ్లను పూజించిన ప్రయోజనము లేదు :

"శివుఁడు గలఁ డటంచు శిలలకు మ్రొక్కెడి
వెఱ్ఱి జీవులార వెతల విడు డి
జీవులందె కాక శిలల నేమున్నది ?"

"తోలు కడుపులోన దొడ్డ వాడుండగ
రాతి గుళ్లలోన రాశి పోయ
రాళ్లు దేవుడైన రాసులు మ్రింగడా !

"మనుష్యుడు సుఖముగా, ప్రశాంతముగా నెక్కువ కాలము బ్రతుకుటకు పుట్టెను గాని అచిరకాలములో చనిపోవుటకు పుట్టలేదు. మీ రెన్నియో కష్టములు పడి సంపాదించిన జీవ వస్తువులు మీ కొరకే కాక కష్టములలో నున్న తోడి మానవుల గూర్చికూడ వినియోగించుడు. పరోపకార బుద్ధిని, మానవత్వమును, మహనీయతను పెంపొందింప చేసికొనుడు. జీవి పోకుండ నిలబెట్టుటని బోధించెను. జీవితోలగు వెనుక మీ వద్ద నున్న జీవ వస్తువు లెందుకు ? అని ప్రశ్నించెను.

దయాదాక్షిణ్యాది గుణ విశేషములతో వివేచనా శక్తికూడ మీకు కావలెను. ఆ శక్తియే మీకు సమ్యక్ మార్గము చూపును. దేవుడు నిష్పక్షపాతి. లంచము లిచ్చి అతని దయను పొందగోరువారు శుద్ధ మూర్ఖులని చెప్పవలెను. "కూడు గుడ్డ తాను కోరునా దేవుడు ?" అని యడిగెను.

వేమన్న కుల భేద మన్నది లేకుండ చేయవలెనని శంఖారావము చేసెను.



"ఉర్వివారి కల్ల నొక్క కంచము పెట్టి
పొత్తు కుడిచి కులము పొలియఁ జేసి
తలను చెయ్యి బెట్టి తగ నమ్మ చెప్పరా !"

వేమన్న మానవునకు దారిద్ర్యము వాతాగ్నివంటి దనెను. దానినుండి అతడు తప్పక విముక్తిగాంచ వలెననెను. ఆర్థికముగా మానవుడు ఉన్నతిని పొందిన కుల సమస్యకూడ చాల వరకు పరిష్కారము కాగల దనెను :

"కులము కన్న నెన్న కలిమి ప్రధానంబు"

నామతము గొప్పది, నా జాతి శ్రేష్ఠమైనదను దురహంకారమును విడువుడని వేమన్న కోరెను. జ్ఞాన హీనులై మత మైకములోబడి కూడు పెట్టుచున్న ప్రత్యక్ష బసవని (ఎద్దును) నానా హింసలు పెట్టుచు రాతి బసవని మాత్రము రంగుగా మ్రొక్కు బసవభక్తు లందరు నిజముగా పాపాత్ములని వారి మూర్ఖత్వమును నిశితముగ విమర్శించెను :

"రాతి బసవని గని రంగుగా మ్రొక్కుచు
గునుకు బసవని గని గ్రుద్దు చుండ్రు
బసవ భక్తులెల్ల పాపులు తలపోయ"

యజ్ఞ యాగాదుల పేరుతో ఆనాడు కొంత మంది బ్రాహ్మణులు చేయుచున్న దుర్మార్గములను దుయ్యబట్టెను. అట్లని వేమన్నకు ప్రత్యేకముగా ఒక జాతిపై ద్వేషము లేదు. దురహంకారము, దుర్మార్గత్వము ఎవరిలో నున్నను వారిని నిర్దాక్షిణ్యముగా విమర్శించెను. ఆనాడు విద్యా వైజ్ఞానిక రంగములలో నత్యధికులైయున్న బ్రాహ్మణులు ఉదార స్వభావులై, అట్టడుగున పడియున్న ప్రజానీకమునకు చదువు, సందెలు నేర్పి, ముందునకు తీసికొని వచ్చుటకు ప్రయత్నించ వలెనని కోరెను. అట్టి సహృదయ

బ్రాహ్మణులు ప్రజలయొక్క సమస్త గౌరవముల కర్హులని చాటి చెప్పెను :

" బ్రాహ్మణులకు సకల భాగ్యంబు లీవచ్చు
గౌరవింప వచ్చు గోరి వారి
జ్ఞాన మొసఁగి జనులఁ గడ తేర్ప గలిగిన "

వేమన్న ఏకేశ్వరోపాసకుడు. ఆ దేవుడు, ఈ దేవుడు అను భేద భావము గాని, ప్రత్యేక విశ్వాసములు గాని అతనికి లేవు. వివిధ మతములలో జెప్ప బడిన మత సిద్ధాంతములు వేఱుగా నున్నను దేవుడొక్కడే యని నొక్కి చెప్పెను.

" దర్శనములు వేఱు దైవంబ దొక్కటి

ఇది వేమన్న నిజరూపము. మానవత్వమే ఇతని మతము. మానవ సమస్యలే ఇతని సమస్యలు. వాని పరిష్కార మార్గ మన్వేషించుటయే ఇతని జీవిత ధ్యేయము.



# అహింసా తత్త్వము - వేమన సర్వజ్ఞులు

వేమన్న మానవుని సృజనాత్మక శక్తిలో నమ్మకము గల గొప్ప ఆశావాది. జీవుడే దేవుడనియు, జీవకారుణ్యమే మోక్షసాధన మనియు చెప్పిన జీవకారుణ్యమూర్తి. మానవత్వమే మహనీయ ధర్మమని చెప్పిన మానవతావాది. ఇతనికి [1]కాయసిద్ధులన్నను, [2]యజ్ఞయాగాదులన్నను, గురుబ్రువుల పూజలన్నను. పటాటోపపు తీర్థసేవలన్నను అత్యంత నిరసన. అవకాశము దొరికినపుడెల్ల వానిని గూర్చి నిశితముగా విమర్శించెను. మానవుడు సచ్ఛీలుడై, దయాదాక్షిణ్యాది గుణవిశేషములతో విచక్షణా జ్ఞానము కలిగి, బాధ్యతాయుత జీవితమును నడుపవలెను. ఈ లక్షణములు కలిగియున్న నాడే ఉత్తమ మానవుడై ప్రకాశించునని ఇతడు చెప్పెను. అదియే యతని జీవిత ప్రయోజనమని ఉద్బోధించెను.

కారణ విమర్శక శేఖరుడైన వేమనార్యుని శాస్త్ర దృక్పథములో బుద్ధభగవానుని అహింసాధర్మము యొక్క పరిపూర్ణత్వమును కూడ మనము చూడగలము. ఇతని కాలమున కొంతమంది బ్రాహ్మణులు యజ్ఞయాగాదుల నెపముతో చేయుచున్న హింసాకాండ ఇతని హృదయమున కెంతయో బాధను కలిగించెను. వారు సదాచారములని చెప్పుచున్న దురాచారములను, క్రూరత్వమును సహింపజాలక :

" జీవి జీవి జంప శివుని జంపుటయగు
జీవుఁ డరసి తెలియ శివుఁడు గాడె?
భావమందు వేగ పరికించి చూడరా "

---

(1) " ఆసలెల్ల దిన్న మేకపోతుల లెల్ల
............పెట్టి పోకల్లు పోదురు "
(2) " సకల యజ్ఞములను సకల తీర్థంబుల
............మంగలి జల మెచ్చు "

“ జీవి జీవిఁజంపి జీవికిఁ బెట్టంగ
జీవి దాన బలిసి చెలఁగుచుండు
జీవహింసకులకుఁ జిక్కునా మోక్షంబు ”

జీవుడే దేవుడు. జీవిని చంపుట యన శివుని చంపినయట్లు. హృదయమున బాగుగా విచారింపుడు. భూతదయాపరులై మనుడు. జీవహింసచేయు కరుణా విహీనులకు మోక్ష మెట్లు లభించును? అని ప్రశ్నించెను.

సోమయాజుల మని పేరులు పెట్టుకొని, పరలోక వేశ్యావరి రంభ సౌఖ్యమున కాశించి యజ్ఞయాగాదులలో మేకపోతుల మెడలను కోసి యజ్ఞవాటికను నెత్తుటిబురదతో నింపి, దుర్గంధపూరిత మొనర్చిన మీ హృదయమునకు ప్రశాంతత యెట్లువచ్చును. ఈ హింసాకృత్యములకు దేవు డెట్లు ప్రసన్నుడగును? దేవుడు ప్రేమ మయుడు. ప్రేమ తత్త్వము నారాధింపుడు. ప్రేమ స్వరూపుడైన పరమాత్ముని దయకు పాత్రులుకండు” అని మానవులను పునీతులఁ జేయు మహోత్కృష్టమైన అహింసాతత్త్వమును (అహింసా పరమో ధర్మః) ఉపదేశించెను. ఇంక నితడు కొంచెము ముందునకు వెళ్లి జీవహింస పూర్తిగామానుటయే కాదు బద్ధశత్రువునుకూడ ప్రేమించునటుల హృదయమును సంస్కరించుకొని, పరిపూర్ణ మానవులు కండని :

“ చంపఁదగిన యట్టి శత్రువు తన చేతఁ
జిక్కె నేని కీడు చేయరాదు
పొసఁగ మేలుచేసి పొమ్మనుటే చాలు ”

చంపదగిన యట్టి శత్రువు తన చేతబడినను అతనికి కీడు చేయకుండ, తగిన విధముగ మేలు చేసిపంపుటయే మానవోత్తముని మహనీయ ధర్మమనెను. దీనిని బట్టి ఈ ప్రగతి శీలునియందు అహింసా వ్రత మెంత పరిపూర్ణ దశను పొందియున్నదో చూడనగును.



బుద్ధ భగవానుడు పరిపూర్ణశాంతము బడయుటకై తన శిష్యులకు ఐదు విధములైన సమాధుల నుపదేశించెను. అందులో మొదటిదగు మైత్రీసమాధిని గూర్చి అత డీవిధముగా చెప్పెను :

“ ఓ శ్రమణులారా, సమస్త ప్రాణుల సుఖమును, చివరకు మీ శత్రువుల సుఖమును కూడ అభిలషించు విధమున ఈ సమాధిలో మీ హృదయమును సంస్కరించుకొనుడు. ఈ ప్రేమయే మీకు పరిపూర్ణ శాంతి నొసంగును. ఇదియే నిర్వాణ మార్గము.”

1809

వేమన్న పరిపూర్ణశాంతిని పొందుటకై తన హృదయమును సంస్కరించుకొనె ననుటకు ఈ పద్యమే చక్కని నిదర్శనము.

సర్వజ్ఞుడు (కన్నడ కవి) అహింసా తత్త్వవిషయమున వేమన్నకు పూర్తిగా వ్యతిరేకి. ఇత డచ్చటచ్చట దేహమే దేవాలయము, జీవుడే దేవుడని చెప్పినను జీవులకు జీవులే ఆధారమనియు, జీవహింస చేయకుండ మానవుడు మనలేడనియు, అసలు జీవహింస అన్నదే లోకములో లేదనియు గట్టిగా చెప్పెను. అత డొకచోట జైనుల అహింసా సిద్ధాంతమును ఖండించుచు చెప్పిన ఈ వచనములే దానికి చక్కని నిదర్శనములు:

“ చర జీవవనుతిందు చరిసి హుదు జదవర్ధ
చరి సదిహా జీవిగళ తిందు జగవర్ధ
చరిసువుదు నోడ సర్వజ్ఞ ”

“ జీవ జీవయతిందు జీవి పదుజగ వెల్ల
జీవ దింహారగెతిం బవర నాకాణె
జీవవీ జగవు సర్వజ్ఞ ”

“ఈ లోకమునగల జీవులు సగము చర జీవులను, మిగిలిన సగము అచర జీవులను తినుచు మనుచున్నవి. జీవులకు జీవులే ఆధారము. నిర్జీవులను తినుచు బ్రతుకుచున్న జీవు లీ ప్రపంచములో నున్నట్లు నాకు తెలియదు. ఒక జీవిని తిని మరొక జీవిని పుట్టించుచుండగ మరణ మెక్కడి దని ప్రశ్నించెను. సర్వజ్ఞు డీ విధముగ అహింసా తత్త్వమును కనుగొన బోయి జీవోత్పత్తి రహస్యముల గూర్చి కూడ ఉపన్యసించెను. ఇతని అభిప్రాయముతో మన మేకీభవించినను, ఏకీభవింపక పోయినను ఇతని వాదచాతుర్యము మాత్రము కొనియాడదగినది.

శాస్త్ర దృష్టితో జూచిన అహింసా తత్త్వము అంత బల మైనది కాక పోవచ్చును. కాని ప్రేమ తత్త్వమును, మానవత్వమును పెంపొంద జేసికొనుటకును, వీని ద్వారా పరిపూర్ణ శాంతిని పొందుట కును ఇది అత్యంత సహకారి. మానవునకు శాస్త్ర దృష్టి, ప్రేమ తత్త్వము రెండును అత్యవసరములైనవియే. ఈ రెంటిలో నేది లోపించినను పరిపూర్ణుడు కాజాలడు.

ఈ ప్రగతి శీలు రిరువురు అనేక విషయములలో నొకరి కొకరు అచ్చపు ప్రతి బింబములై వెలసినను అహింసా సిద్ధాంతము విషయమున మాత్రము విభిన్నాభిప్రాయములు కలిగియుండుట సుస్పష్టము.

# సమాజ న్యాయము - వేమన్న

ఆంధ్ర సారస్వత ప్రపంచమున ప్రగతి శీలుడైన ప్రజ్ఞామూర్తి వేమన్న. ఇతడు ప్రజా కవిగా, మానవతా వాదిగా, ఉత్తమ సంఘ సంస్కర్తగా - పెక్కు రూపములతో మనకు గోచరించును. మానవత్వమే ఇతని మతమని, సమాజన్యాయమే ఇతని జీవిత ధ్యేయమని ఇతని కవిత్వము ద్వారా మనము తెలిసికొనుచున్నాము.

ఈ మహాపురుషుడు జాతి కుల మత విభేదములను మొదలంట రూపుమాపవలె ననియు, మానవ జాతి యొక కుటుంబము కావలెననియు శంఖారావము జేసెను.[1] మూఢ విశ్వాసములను, మూర్తి పూజలను నిర్దాక్షిణ్యముగా ఖండించెను. ప్రజలు తార్కిక దృష్టిని పెంపొంద జేసికొన వలెనని పలువిధముల బోధించెను. మానవుని సాంఘిక సమస్యలకు, అతని ఆర్థిక సమస్యలకు అవినాభావ సంబంధ మున్నదని స్పష్టీకరించెను. ప్రతివారు శ్రమించి, న్యాయమార్గమున ధన సంపాదన చేసి, సుఖముగా, ప్రశాంతముగా జీవింపవలెనని కోరెను. శ్రమములోనె యున్నది సర్వ మని నొక్కి వక్కాణించెను.

వేమన్న ఏ విషయము చెప్పినను అది నూటిగా, స్పష్టముగా శాస్త్ర దృష్టికి ప్రతి బింబమై వెలుగుచుండును. “జాతులు, కులములు

1. ఉర్వి వారి కెల్ల నొక్క కంచము.........
తోలు కడుపులోన ........................
రాతి బొమ్మ కేల రంగైన వలు వలు........... } మె॥ చూడనగును.
శ్రమములోన నుండు సర్వంబు...............

పోవలెను. మత విభేదములు తొలగవలెను, సాంఘిక న్యాయ మేర్పడ వలెను—అని చెప్పినంత మాత్రన అది రాదు. దానిని సాధించుటకు అనేక మార్గము లున్నవి. అందులో నత్యంత ముఖ్యమైనది మనుష్యుని ఆర్థిక స్తోమత. మానవుడు ఆర్థికముగా బలపడిన నాడే అతని సాంఘిక సమస్యల పరిష్కారము సుకరమగును.” అని చెప్పి కులమునకు, కలిమికి గల సంబంధమును ఈ విధముగా వివరించెను.

“కులము లేని వాడు కలిమిచే వెలయును
కలిమి లేని వాడు కులము దిగును
కులము కన్న నెన్న గలిమి ప్రధానంబు”

“కులము గలుగు వారు గోత్రంబుగలవారు
విద్యచేత విఱ్ఱవీగు వారు
పసిడి గల్గువాని బానిస కొడుకులు”

సమాజములో తక్కువ కులమువారుగా జూడబడు వారుకూడ కలిమిచే పెద్ద కులము వారగుదురు. కలిమి లేని పెద్ద కులము వారుకూడ కులము దిగుదురు. కులముకంటె కలిమియే ప్రధాన మని తెలిసికొనవలెను.

మాది గొప్ప కులము, మేము పేరుగాంచిన పెద్ద వంశమునకు జెందిన వారము, మాది ఋషి గోత్రము, మేము విద్యావేత్తలము అని విఱ్ఱవీగు వారుకూడ ఆ యా సందర్భములందు ధనవంతులకు దాసీ పుత్రులతో సమానులగుదురు” అనెను.

దైవ సృష్టిలో గల సమస్త ప్రజలు, సర్వవిధముల స్వేచ్ఛా స్వాతంత్య్రములతో, శాంతితో సుఖముగా నుండ వేమన్న కోరెను.

Tel. 1809



ముఖ్యముగా గ్రామీణ జీవితములో ధనిక దరిద్రవ్యత్యాసము అతనికి దుర్భరముగా నుండెను. ఆ వ్యత్యాసము కొంత వరకు తగ్గిన గాని సమాజములో శాంతి నెలకొనదని యతని అభిప్రాయము. దానికొరకు అతడు ప్రజల కనేక విధములైన సూచనలు చేసెను. పెక్కు విధముల బోధించెను. సామాన్య జనులు తమ ఆర్థిక స్థితిని పెంపొందించు కొనుటకు గట్టి కృషిచేయ వలెనని ఒకవైపు చెప్పుచు ఇంకొక ప్రక్క ధనవంతులు కరుణా పూరిత హృదయులై లేని వారికి సహాయపడవలెనని కోరెను. అట్లు సహాయపడుటలోకూడ వారు విచక్షణా దృష్టితో చూడ వలెననెను. కుల మత శాఖా భేదము లేమాత్రము చూపకుండ, వట్టిలేని పేదవారికి మాత్రము సహాయ పడవలెనని ఉద్బోధించెను.

కూటికి గుడ్డకు లేక ఎంతో మంది అలమటించుచుండ కొద్దిమంది సర్వభోగము లనుభవించుట వలన సమాజములో అశాంతి ప్రబలును. అశాంతితో గూడిన సంఘము అరాచకముల కాలవాల మగును. ఈ సత్యమును ధనవంతులు గ్రహించి బీదవారిపట్ల సానుభూతితో వ్యవ రింపవలెనని ఉపదేశించెను. అతని ఉపదేశములు హృదయము లేని కొంతమంది ధనవంతుల చెవుల కెక్కినట్లు లేదు. వేమన్న ఉద్రిక్త స్వభావుడు. కోప మాపుకొనలేక ఆకలన్న నిరుపేదల కన్నము బెట్టక వేశ్యలకై వేలు లక్షలు గుమ్మరించు ధన మదాంధులను “లంజదాని కొడుకు లంజెల కిచ్చురా”అని తిట్టెనుకూడ. అంతటితోగూడ ఆగలేదు. వారు పేద ప్రజలకు ఆర్థిక సహాయము చేయని పక్షమున “నటలనైన సాహసముననైన, సంపదవారి వలన సాధించి బడుగులకు పెట్టు విప్లవ వీరులు ముందుకు వత్తురనికూడ హెచ్చరించెను.

ఇవన్ని ఇట్లుండ ఈ ప్రగతివాది సమాజన్యాయమునకు గొప్ప సూచనకూడ చేసెను.

వేమన్నకు పూర్వపు తెలుగు దేశ గ్రామీణ జీవితము చాల వరకు గృహపరిశ్రమావలంబన సహకార భావముతో, స్వయంసమృద్ధమై శాంతితో నొప్పియుండెడిది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఆనాడు సర్వసాధారణమైనది, "కలిసియుండిన కలదు సుఖము" అను విశ్వాసము ప్రజలలో నిండుకొనియుండెడిది. ముఖ్యముగా రైతు లోకములో. వారు ఇతరులపై ఆధారపడకుండ ఆలు బిడ్డల. అక్కచెల్లెండ్రి, అన్నదమ్ముల సహాయముతో వ్యవసాయపు పనులు సక్రమముగా చేసికొనుచుండిరి. అంగబలము, సంఘబలము గలవారే ఆనాడు పల్లెలలో పెద్దవారు. ఆనాడననేల ఈనాడుకూడ వారే కదా! కొంతమంది దూరదృష్టిగల ధనిక రైతులు ఆనాడు తమ ఆడ బిడ్డలను బీద రైతు కుటుంబముల కిచ్చి, అల్లుండ్ర నిల్లరికము తెచ్చుకొనుటకూడ కలదు. అట్లు వచ్చిన అల్లుండ్రు విశ్వాస పాత్రులై అణకువతో నుండుటకూడ కలదు. ఆ మనువులు నిజముగా పెనవేసినట్లే యుండెడివి. అదొక విధమైన వ్యవస్థ. ధనవంతుల స్వార్థములో ఔదార్యముకూడ కొంత కానవచ్చుచుండెను.

వేమన్న కాలము నాటికి ఈ వ్యవస్థ శిథిలావస్థలోనికి వచ్చినది. ధనిక దరిద్ర భేదము విపరీతముగా పెరిగి పోవుచుండెను. పేదవారి పెండ్లిండ్లు వారివంటి వారితోనే జరుగుచుండెను. వారికి ధనవంతులెంత దగ్గరి బంధువులై యున్నను పిల్లల నిచ్చి పుచ్చుకొనుటలో మాత్రము చాల దూరమగు చుండిరి. పేదవారి దొక వర్గముగ, ధనవంతుల దొక సంఘముగ ఏర్పడుచుండెను. అభ్యుదయ భావుడు, విశుద్ధ మానసుడైన వేమన్న ఈ రెండు వర్గములలో సమరసదృష్టి, సహభావము పెంపొందింప గట్టి ప్రయత్నము చేసినట్లు తెలియుచున్నది. అది ఆనాటి సమాజన్యాయ సౌధ నిర్మాణమునకు చక్కని బలమైన



స్తంభమువంటిదని అతని దృఢ విశ్వాసము. ధనవంతులు ముందుకు వచ్చి పూర్వమువలె బీదలతో సంబంధ బాంధవ్యములు చేసికొని వారి సహృదయత్వమును చూపవలె ననెను :

"కలిమిఁ జూచి యియ్యఁగాయ మిచ్చినయట్లు
సమున కియ్య నిదియు సరసతనము
పేద కిచ్చు మనువు పెనవేసి నట్లుండు"

ధనమును చూచి యిచ్చిన శరీర మిచ్చినట్లగును. సమాన వియ్యమందిన సరసతనమే. దాని నెవరు కాదన గలరు? కాని పేద కిచ్చుమనువు మాత్రము పెనవేసి నట్లుండు ననెను. ఇది చాల గొప్ప విషయము.

ఈ విధముగా ధనిక దరిద్ర భేదము శ్రుతి మించినరాగమున పడకుండ తన ధర్మ సూత్రములతో పెనవేసి, చక్కజేయ ప్రయత్నించిన ప్రత్యక్ష వేదాంతి, ప్రజాస్వామిక సామ్య వాది మన వేమనార్యుడు.

# వేమన్న - వళ్లువరు

వళ్లువరు తమిళ సారస్వత ప్రపంచమున సాటిలేని ప్రజా కవి. ఇతని కావ్యము పేరు 'తిరుక్కుఱళ్' తిరుక్కుఱళ్ అనగా పవిత్రమైన పద్యము లని యర్థము. ఇవి యొక విధమైన దేశీయ ఛందస్సులో రచింపబడినవి. ఇట్టి యందమైన - ఆకర్షకమైన ఛందము ఏ యితర ద్రావిడ భాషలలో కనిపింపదు. (తెలుగులో ద్విపదను, కన్నడమున త్రిపదిని వీనితో కొంతవరకు సరిపోల్పవచ్చును) తిరుక్కుఱళ్ చక్కగా చెక్కి దిద్ది తీర్చిన మంజుల రచన. అలతి యలతి పలుకులతో నొప్పిన మృదుమధుర మనోహర కావ్యము.

వళ్లువరు ఒక ఋషివంటివాడు. ఇతడు సమాధి నిష్ఠలో కూర్చుండి, ఒక క్రమపద్ధతిలో తన కావ్యమును రచించినట్లు తోచుచున్నది. ధర్మార్థకామములను మూడు పురుషార్థములను గూర్చి మాత్రము ఇందులో వివరింపబడియున్నది. మోక్షమునుగూర్చి చెప్ప లేదు. దీనికి కారణము తెలియదు. 1809

మానవుని బాధ్యతాయుత నైతిక జీవితమునకు సంబంధించిన ధర్మము లనేకములు చిన్న చిన్న సూత్రములలో నిమిడ్చి, అత్యంత సులభ మార్గమున వళ్లువరు బోధించెను. తిరుక్కుఱళ్‌ను 'సర్వధర్మ సార సంగ్రహ నీతి కావ్య'మని ఒక్క మాటలో చెప్పవచ్చును.

సామాన్య అక్షరాస్యుడు మొదలుకొని మహా మేధావి వరకు అందరికి అందుబాటులో నుండి, వారివారి భావనా శక్తికి తగినట్లుగ ఆనందము కలుగజేయు కావ్యరాజ మిది. మానవ జీవితమునకు సంబంధించిన ఎటువంటి జటిల సమస్యనైనను విడదీసి, పరిష్కార మార్గమును చూపు భవ్య సూత్రము లిందు నెన్నియో పొందుపడియున్నవి. ధర్మ పథావలంబకులకు, సంస్కార భావులకు, నీతి బోధకులకు, మేధావులకు

సమాజములో నెంత గొప్ప స్థానము కలదో అంత గొప్ప స్థానము తిరుకుఅళ్ కర్తకు తమిళ వాఙ్మయ ప్రపంచమున కలదు.

వేమన్న పద్యములు తిరుక్కుఅళ్ వలె ఒక క్రమపద్ధతిలో వివరముగా లేవు. ఇతడొక చోట స్థిరముగా కూర్చుండి కావ్యమువలె వ్రాయవలెననుకొని వ్రాయలేదు. తిరుక్కుఅళ్ వలె తీర్చి దిద్దిన రచన కాదు. ఇచ్చటచ్చట ఏవో రెండు మూడు పద్యములు తప్ప ఇతడు పురుషార్థములకు సంబంధించిన గృహస్థాశ్రమ ధర్మములగూర్చి గాని, రాజనీతి విశేషముల గూర్చి గాని ఏమియు చెప్పలేదు. అయినను 'వాక్యం రసాత్మకం కావ్యమ్'—అన్న విశ్వనాథుని కావ్య నిర్వచనము ప్రకారము ఇవికూడ ఒక మహా కావ్యమే యని చెప్పవచ్చును.

వేమన్న స్వేచ్ఛా ప్రవృత్తిగల వాడు. విశృంఖల విహారి. మహావిష్ణువువలె సర్వవ్యాపి. ఇతడు త్రొక్కనిచోటుగాని, చూడని ప్రాంతము గాని, కలిసికొనని మనుష్యులు గాని, తెలిసికొనని విశేషములు గాని లేవని చెప్పవలెను. ఇతడు కూడ వళ్లువరువలె అత్యంత సులభమైన దేశీయ ఛందములో (ఆటవెలది) పద్యరచన చేసెను. ఇతని కవిత్వము వాస్తవికతకు పట్టుకొమ్మ భావనాశక్తికి ప్రతిబింబము. సామాన్యముగా తెలుగువాడు తన నిత్య జీవితములో ఏ భాష వాడునో ఆ సులభ సుందర సజీవ భాష వేమన్నది. ఇతడుకూడ వళ్లువరువలె చిన్న చిన్న పలుకులలో గంభీర భావము లిమిడ్చి చెప్పుటలో గడు నేర్పరి. స్పష్టత-నిరాడంబరత, సంగ్రహ శక్తి, ఇతని కవిత్వమునకు ముఖ్య లక్షణములు.

వళ్లువరు సంప్రదాయ ధర్మ శాస్త్ర వాసనా విలసిత అశేష లోక జ్ఞాన సంపన్నుడుగను, గొప్ప రాజనీతిశాస్త్రకోవిదుడుగను, ఉత్తమ నీతి బోధకుడుగను, మానవతావాదిగను, మహనీయ మూర్తిగను కనిపించుచున్నాడు. ఇతనిలో తథాగతుని నిశ్చల సమాధి నిష్ఠను గాంతుము. ఇతని కవిత్వములో భావావేశముకంటె, భావ నిగ్రహ



వ్యక్తీకరణ శక్తి మెండు. నిరాడంబరతకు, స్పష్టతకు, సంగ్రహశక్తికి ఇతని కవిత్వముకూడ పెట్టినది పేరు.

వేమన్న కవిత్వములో సంప్రదాయ ధర్మ శాస్త్ర వాసనలు చాల తక్కువ. ఇతడు సంఘాభి వృద్ధికి ఏ ధర్మములు తోడ్పడునో అవియే ఉత్తమ ధర్మము లని చాటి చెప్పిన ప్రగతిశీలుడు, మానవుని సృజనాత్మక శక్తిలో నమ్మకముగల ప్రత్యక్ష వేదాంతి. జాతి కుల మత విభేదములు లేని నాగిరిక సమాజ నిర్మాణమే ఇతని పరమాశయము, సమాజ న్యాయమే ఇతని జీవితములోని ధ్యేయము. ఇతని ధర్మములలో, నీతులలో ఉపదేశములలో బుద్ధ భగవానుని హేతువాద దృష్టిని గాంతుము.

ఈ భేదము లటుండగా స్వభావములలో కూడ ఈ యిరువురి మధ్య చాల భేదమున్నవి. వళ్లువరు ఎంత శాంత స్వభావుడో వేమన్న అంత ఆవేశ పూరిత హృదయుడు. దీనికి కారణము వేమన్న విప్లవవాది (Revolutionary) వళ్లువరు నీతి బోధకుడు (Moralist) దీనిని వీరిరువురి కావ్యములు విమర్శనా దృష్టితో పరిశీలించిన సహృదయులు తెలిసికొందురు.

వళ్లువరు క్రీ॥ శ॥ రెండవ శతాబ్దమునకు జెందినవాడు. వేమన్న పదునేడవ శతాబ్దము వాడు. వారి వారి కాలములందు గల మత సాంఘిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో నుంచుకొని వారి ధర్మములను, నీతులను ఉపదేశములను అర్థము చేసికొనవలెను. వళ్లువరు నివసించు కాలమునాటి ప్రజా జీవితము వేమన్న కాలములో నున్నంత అధ్వాన్న స్థితిలో లేదు. వళ్లువరు కాలమున ఒక విధమైన వృత్తి విద్యావలంబన సహజ సహకార సంఘ జీవిత ముండెడిది. పల్లెలు చాల వరకు స్వయం సమృద్ధములై యలరారుచుండెను. వేమన్న కాలము

నాటికి అన్నియు తారుమారై అనేక విధములైన దురాచారములతో తెలుగు సమాజము కల్మల భూయిష్ఠముగా నుండెను.

ఇవన్నియు నటుండగ కొంతమంది వ్యక్తులు కొన్ని గుణములతో పుట్టుదురు. వారి గుణములకు సంఘ ప్రభావముకూడ తోడ్పడును. వేమన్న పుట్టుకతోనే హేతువాది. ఉదాసీనభావ మేకోశములో కూడ లేని విశుద్ధ మానసుడు. వళ్లువరు శుద్ధ సాత్వికుడు.

ఈ ప్రజా కవుల కావ్య రచనా మార్గములలో ఉపయోగించిన భాషలో, ధర్మములలో, ఆ ధర్మములు బోధించు పద్ధతులలో, విశ్వాసములలో తుదకు స్వభావములలో భేదమున్నను వీరి జీవిత ధ్యేయము మాత్రమొక్కటే. అదే విశ్వమానవ కళ్యాణము. దీనిని వారి కవితా తత్త్వమును బట్టి తెలిసికొనుచున్నాము. ఈ విషయమున వీరిలోగల పోలికలను కొంచెము పరిశీలింతము :

## ఇరువురును ప్రజాకవులే

వళ్లువరు అందమైన దేశీయ ఛందములో (కుఱళ్) ఆనాటి సామాన్య ప్రజల భాషలో, చిన్న చిన్న మాటలతో ప్రజాక్షేమమే పరమార్థముగా అత్యంత సులభమైన పద్ధతిలో హృదయమునకు హత్తు విధముగ మనోహరముగా రచించెను.

వేమన్నకూడ మిక్కిలి సులభమైన దేశీయ ఛందమగు ఆటవెలదిలో, ప్రజల భాషలో లోకోక్తులతో అలతి, అలతి పలుకులతో అందరికి అర్థమగు విధమున పద్యములు చెప్పెను.

## ఇరువురును ఏకేశ్వరోపాసకులే

వళ్లువరు ఏకేశ్వరోపాసకుడని అతని కావ్యమున మొదటి పద్యమే మనకు చెప్పక చెప్పుచున్నది. ఇతడు దేవునకు ఒక పేరుపెట్టి



స్తుతింప లేదు. సృష్టికి కారణమైన ఆదిభగవానుని ప్రార్థించి గ్రంథ రచనకు ఉపక్రమించెను.

" అకరమ్ ముదల ఎళుత్తు ఎల్లామ్;
ఆది బగవర్ ముదఱ్ఱే ఉలకు "

అక్షర ప్రపంచమునకు అకారము ప్రథమమైనట్లు ఈ ప్రపంచమునకు భగవంతుడే ప్రథముడని భావము.

వేమన్నకూడ ఏకేశ్వరోపాసకుడనుటకు అతని పద్యమును చూడనగును :

" పసులవన్నె వేఱు పా లేకవర్ణమా
పుష్పజాతి వేఱు పూజ యొకటి
దర్శనములు వేఱు దైవంబదొక్కటి "

పశువుల వన్నెలు వేరైనను పాలు మాత్రము ఏక వర్ణము. పుష్పజాతి వేరైనను పూజ మాత్రము ఒకటే. ఆ విధముగనే దర్శనములు వేరైనను దేవుడు మాత్రము ఒక్కడే యని తెలిసికొనవలెను.

## కులము

మానవ జాతి అంతయు ఒక కులమని వేమన్న చాటి చెప్పినట్లు వళ్లువరు చెప్ప లేదు. ఇచ్చటచ్చట కొన్ని కుఱళులలో కులమునుగూర్చి అస్పష్టముగా నున్నది. ఒకటి మాత్ర మతడు గట్టిగా చెప్పెను:

పుట్టుకతో సమస్త జనులు సమానులే. వారి వారి పనులను బట్టి భేదము లేర్పడు చున్నవనెను.

" ప్రభవ మొప్పు నశేష జీవంబులకును ;

విభవ మొప్పను చేయు కృత్యభిదపలన " (కుఱళ్ 972)

" జన్మనా జాయతే శూద్రః, కర్మణా జాయతే ద్విజః " అన్నమాట - "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః " అన్న గీతా వచనమునకు వళ్లువరు మాటలు దగ్గరగా నున్నవి.

వేమన్నకు ఈ విషయమున గల ప్రగతి శీల దృక్పథమును పరిశీలింతము :

" కులము హెచ్చు తగ్గు కొదువలు పని లేదు
సాను జాతమయ్యె సకల కులము
హెచ్చు తగ్గు మాట లెట్లెఱుంగగవచ్చు ?

దైవ సృష్టిలో సకల కులములు తోబుట్టువులవలె సమానమైయుండ ఒకటి పెద్దకులము, ఇంకొకటి చిన్న కులమని యెట్లు చెప్ప వచ్చును? కావున హెచ్చు తగ్గు మాటలు కట్టిపెట్టి మానవులందరు ఒక కులముగా మనవలెనని కోరెను.

## మానవునకు దారిద్ర్యముకంటె భయంకరమైన దింకొకటి లేదని ఇరువురును జెప్పిరి

ఈ ప్రపంచమున మానవునకు దారిద్ర్యము కంటె భయంకర మైన దింకొకటి లేదు. దాని నుండి అతడు తప్పక విముక్తి పొందవలెను అని వళ్లువరు ఈ విధముగా జెప్పెను.

పేదరికమను పాపి ఈ భూలోకమునకు వచ్చి, ఈ లోకమును పరలోకమును రెంటిని నాశనము చేయుచున్నది. అనగా మానవుడు ఆ పాడు దారిద్ర్యమునుండి తన ఐహికాముష్మిక సుఖములను రెంటిని గోల్పోవు చున్నాడని చెప్పెను.

Tel. 1809



" నెవ్వమాడ్కి నెవ్వగయది నెమకి చూడ
నెవ్వమాడ్కి నెవ్వగయది నెవ్వయయగు (కుఱళ్ 1041)

" పేదఱికమగు నొక్కపాపి చనుదెంచు
నా పరమును నిహంబునుఁ దోపనీక " (కుఱళ్ 1042)

వేమన్న దారిద్ర్యమును దావాగ్నితో పోల్చెను.

" ధనము లేమి యనుట దావానలంబగు
తన్నుఁ జెఱుచు మీఁతె దాఁపుఁ జెఱుచు
ధనము లేమి మదిని దలఁపనె పాపంబు "

1809

ధనములేమి యని చెప్పుట దావానలముతో సమానమైనది. దావా నలము తన్ను దహించుటయే కాక సమీపించు వారిని నాశనము చేయును. దారిద్ర్యము మనస్సున తలచినంత మాత్రనే బాధాకరముగా నుండును. అట్లు తలంచుట పాపమనికూడ చెప్పవలెను. కావున బుద్ధి మంతుడు "కృషితో నాస్తి దుర్భిక్షం "—అన్న మాట జ్ఞప్తికి దెచ్చి కొని ధన సంపాదనకై పాటుపడవలెనని చెప్పెను.

## ధనవంతులు విచక్షణాదృష్టితో పేదవారికి సహాయపడవలెనని ఇరువురును కోరిరి

'ధనవంతులు దయానిధులై విచక్షణా దృష్టితో దానమునకు అర్హులైన పేదవారికి మాత్రము దానముచేయవలెను. అదే నిజమైన పాత్ర దానము. తక్కినవారి కిచ్చిన దానము ప్రతి ఫలమాసించిన ట్లగును ' అని వళ్లువరు చెప్పెను.

"దీనులకు నొండు నొసఁగుటే దాన మితర
మా సకల మెంచు ప్రతినిరీక్ష్యార్థయుతము
(కుఱళ్ 221)

వేమన్నకూడ వీనినే నొక్కి చెప్పెను.

"వట్టి లేని పేదవారికీ దగు నీవి" అనెను.

## తన క్రోధమే తన శత్రువని ఇరువురును చెప్పిరి

'కోపము సమస్త పాపములకు మూలము. కావున ఎట్టి శత్రువు పట్లనైనను కోపము విడుచుట మంచిది. మానవుని హాసమునకు, ఆనందమునకు కోపముకంటె వేరొక శత్రు వేదైననున్నదా?

మానవుడు తన్ను తాను కాపాడుకొనవలెనన అతడుతప్పక తన కోపమును అదుపాజ్ఞలో నుంచి కొనవలెను. అట్లు చేయుని పక్షమున తన కోపమే తన శత్రువై తన్నే నాశనము చేయును' అని వళ్లువరు చెప్పిరి.

"మఱచుటగు నేరి యెడను నమర్షము మఱి
కలుగునల దాని వలనఁ జెట్టలు పొడముట"
(కుఱళ్ 303)

"హాసము ముదంబుఁ జెఱచు నయ్యలుక కంటె
వైవములు నొందుగల వోర్ప్ర ప్రజితులకును"
(కుఱళ్ 304)

వేమన్న దీనినే సూటిగా చెప్పెను.

"కోపమునను ఘనత కొంచమై పోవును
కోపమునను మిగుల గోడుఁ జెందు
కోపమడఁచె నేనిఁ గోరిక లీడేఱు"



'కోపమువలన మనుష్యుని గొప్ప తనము తగ్గిపోవును. కోపమువలన అన్ని విధములైన కష్టములు సంభవించును. కోపమెవరికి పనికిరాదు. కోపమును ఎవరు జయించుదురో వారే అన్ని కోర్కెలను బడయ గల్గుదురు' అనెను.

## ఇరువురును అహింసా వాదులే

సుకృత కర్మ అనగా నేమి? అదే అహింస జీవులను హింసింపకుండ ఉండుటయే అహింస. హింసా కృత్యమువలన మానవుని సుకృతములన్నియు నశించును. సమస్త జనులు భూతదయా పరులై మనవలెను. అని వళ్లువరు చెప్పెను.

"సుకృత కర్మ మెదన్న నెంచుటకహింస
యితర కర్మ మఖండము నిచ్చు హింస"

వేమన్న కూడ ఈ విధముగనే చెప్పెను:

"జీవ హింసకులకుఁ జిక్కునా మోక్షంబు?"

జీవహింస చేయు కరుణాహీనులకు మోక్ష మెట్లు వచ్చును? అని ప్రశ్నించెను.

## ఇరువురు లౌకిక నీత్యుపదేశకులే

మానవుడు దయాదాక్షిణ్యాది గుణవిశేషములతో నైతిక సంపద కలిగి, బాధ్యతయె తన పరమ ధర్మముగ భావించి, సంఘాభివృద్ధికి పాటుపడవలెను. అతడు లోకములో మెలగుటకు కేవలమతని నైతిక సంపదయే కాదు. అతనికి లౌకిక జ్ఞానముకూడ చాల కావలెను. దానిగూర్చి వళ్లువరు చెప్పిన ఈ మాటలు చూడనగును.

'సున్నపు గోడకు సున్నము పూసిన అది ఆ గోడలో ఎట్లు లీనమై పోవునో ఆ విధముగనే బుద్ధిమంతుడు నీచులతో కలసిమెలసి వారిలో లీనమైపోయినట్లుండి, తన ప్రత్యేక తను కాపాడు కొనవలెను.

"జిగిఁగలారిచో జిగిఁగలారుగనగుత వె
లరుఁగలారి చోఁగనుత వెల్లసుధ వన్నె (కుఱళ్ 714)

వేమన్న

"నిజము చెప్పరాదు నీచుతోను" అనెను.

నీచులతో నిజము చెప్పకపోయిన బాధలేదని అతని భావము. ఇట్టి లౌకిక జ్ఞానము మానవునకు అత్యావశ్యకము. ఇది లేనినాడు అతడు సమాజములో మెలగుట చాల కష్టము. అడుగడుగున చిక్కులేర్పడును.

ఈ విధముగ ఈ ప్రజాకవులు నన్నిహితులగు చున్నారు.

# వేమన్న నీతులు - విమర్శనలు

నీతులు, ధర్మములు దేశ కాలపరిస్థితుల ననుసరించియుండు మాట అందరికి తెలిసిన విషయమే. సంఘమున ఏ విధమైన కలహాములు లేకుండ ప్రజలు పరస్పర సహకార భావముతో క్రమ శిక్షణ గలిగి, సుఖముగా ప్రశాంతముగా జీవించుటకు ఏ నీతులు, ఏ ధర్మములు తోడ్పడునో అవే ఉత్తమ నీతులు ; అవే గొప్ప ధర్మములు. నీతులు, ధర్మము సంఘము ననుసరించి సదా మారుచుండును.* ఇవి మానవులచే వారి అవసరములబట్టి కల్పింపబడినవిగాని సనాతనములు కావు. వీనిని గూర్చి వేమన్న ఒక చోట చెప్పిన ఈ పద్యమును చూడుడు :

"మేనమామ బిడ్డ మెరసి పెండ్లామయ్యె
అరవలందు చెల్లె లాయె నదియు
వలసిన పుణ్యంబు వలదన్న పాపంబు"

తెలుగు దేశమున చాల కుటుంబములలో మేనమామ బిడ్డను వివాహాము చేసికొను ఆచారమున్నది. అరవదేశమున మేనమామ బిడ్డను చెల్లెలుగా భావింతురు. (నాటుకోటసెట్టి కుటుంబములలో నిది చాల ముఖ్యమైనది) మనుష్యునకు అవసరము వచ్చినప్పుడు పుణ్యము, అవసరము లేనప్పుడు పాపము. అనగా పాపపుణ్యములు మానవుని అవసరముబట్టి యేర్పడినవని వేమన్న చెప్పెను.

వేమన్న నీతులు, ధర్మములు, విమర్శనలు హేతువాద విలసితములు. వాస్తవికతకు పట్టు కొమ్మలు. పూర్వ సంప్రదాయ శాస్త్ర

---

* ఒకప్పుడు ప్రజలు 'నావిష్ణుః పృథివీ పతిః'అని రాజును విష్ణువుగా పూజించుచుండెడివారు. అదే గొప్ప ధర్మము. ఇప్పుడు రాజులేలేరు. ఒకప్పుడు వర్ణా శ్రమ ధర్మ రక్షణే గొప్పధర్మము. ఇప్పుడు వర్ణధర్మము అధర్మ ధర్మము. ఇట్లు ఎన్నియోచూడనగును.

వాసనలు లేని సమయోచిత సద్యోజాతములు. సామాన్య ప్రజల వాడుక భాషలో, సామెతలతో, దృష్టాంతములతో, ఉపమానములతో నొప్పియున్న మనోహర మృదూక్తులు. పామరుడు మొదలు మహామేధావి వరకు అందరికి అందుబడిలో నుండి అలరించు పారిజాత కుసుమములు.

వ్యక్తి యొక్క ధర్మములు, నీతులు అతని మనస్తత్త్వముపై ఆధారపడియుండును కదా? వేమన్న ప్రగతి శీలుడైన ప్రత్యక్ష వేదాంతి. ఇతని నీతులలో, ధర్మములలో విమర్శనలలో అస్పష్టతకు గాని, అవాస్తవికతకుగాని చోటు లేదు. ఇతడేవి చెప్పినను, దేనిని గూర్చి ప్రశ్నించినను అవి సూటిగా తేటగా నుండును.

వేమన్న నీతులను, విమర్శనలను నాల్గు విధములుగా విభజింప వచ్చును.

హాస్య రసానంద దోళికల నూగించు సుందర నందన వనములు కొన్ని, తీవ్రతర భావములతో నొప్పి హృదయమునకు చురుక్కున నాటు చురకత్తులు కొన్ని, ప్రగతి శీలుర హృదయములకు మంచి విందు నొసగు మందారమాలలు కొన్ని, నిత్య జీవితపు నెయ్యపు పల్కులు కొన్ని చూచెదము.

### వేమన హాస్యరసగర్భిత విమర్శనలు

" సకల తీర్థములను సకల యజ్ఞంబుల
తలలఁ గొరుగకున్న ఫలము లేదు
మంత్రజలము కన్న మంగలిజల మెచ్చు "

సమస్త తీర్థములందు, సకల యజ్ఞములలో ముందుగా తలలు గొరుగు కొనవలెను. అట్లు గొరుగుకొనకున్న ఫలమే లేదట! దీనినిబట్టి చూడ



మంత్ర జలము కంటె మంగలివాని జలమే ఎక్కువని అర్థమగుచున్నది. ఈ చివరి మాట ఎంత హాస్య రసగర్భితమో చూడుడు.

" గుహలలోనఁ జొచ్చి గురువుల వెదకంగ
క్రూర మృగ మొకండు తారసిలిన
ముక్తిమార్గ మదియె ముందుగాఁ జూపురా "

గొప్ప గురువులు ఊళ్లలో నుండరు. కొండ గుహలలోనుందురు. వారి నాశ్రయించిన గాని ముక్తిమార్గము దొరకదను భ్రాంతితో మూఢ ప్రజలు గురువులను వెదకుటకై కొండలెక్కినపుడు దురదృష్టవశము ననో అదృష్టవశముననో ఒక క్రూరమృగము తారసిలిన వెంటనే అది వారికి ముక్తిమార్గమును ముందుగా చూపును. ప్రజల మూర్ఖత్వముపై చేసిన ఈ విమర్శకు నవ్వనివా రెవరు?

1809

" మేక కుతుకఁ బట్టి మెడ చన్నుగుడువఁగా
ఆఁకలేల మాను నాశ గాక
లోభివాని నడుగ లాభంబు గలుగునా "

మేక మెడకు కూడ రెండు చన్నులు వ్రేలాడుచుండును. అవి పాలిచ్చునను భ్రాంతితో (మేక) కంఠమును పట్టి చన్ను గుడిచిన ఆకలి దీరునా? అది వట్టి ఆశగాదా! ఆ విధముగనే హృదయము లేని లోభివాని నడుగుటవలన సుంతైన లాభము లేదని వేమన చెప్పెను. ఈ పోలికలోని రమణీయతనుగూర్చి చిరునవ్వుతో నాలోచింతము.

" లోభివానిఁ జంప లోకంబు లోపల
మందు లేదు వేఱె మతము కలదు
పైక మడిగినంత భగ్గున పడి చచ్చు "

లోభివానిని చంపుటకు లోకములో మందన్నదే లేదు. అతనిని చంపుటకు వేరొక పద్ధతి మాత్రము కలదు. అదేదన పైక మడిగిన

చాలును. వెంటనే భగ్గున మండిపడి చచ్చును. హాస్యరస గర్భితమైన ఈ విమర్శనతో వేమన్న లోకమున గల లోభుల నందరిని చంపివేసెను.

"రాయి దేవుడైన రాసులు మ్రింగఁడా?" అని ప్రజలను వేమన సూటిగా ప్రశ్నించెను. "వెచ్చ మాయె ననుచు వెక్కి వెక్కి యేడ్చురా" అని లోభిని విమర్శించెను. "తలలు బోడులైన తలఁపులు బోడులా?" అని సన్యాసిని విమర్శించెను. "రాతి బసవని గని రంగుగా మ్రొక్కుచు" అని బసవని భక్తులను పరిహసించెను. ఇట్టి వింకెన్నియో కలవు.

## చురుక్కున నాటు చుర కత్తులు

"చాకి వాడు కోక చీకాకు పడఁజేసి
మైలఁ దీసి లెస్స మడిచినట్లు
బుద్ధి చెప్పువాఁడు గ్రుద్దిన నేమయా?

చాకలి కోకను బాగుగా ఉతికి మురికిని తీసి చక్కగా మడిచి మన కిచ్చును. దానికి మనము సంతోషింపవలెను కదా! ఆ విధముగనే బుద్ధి చెప్పి, మంచి మార్గమున పెట్టువాడు ఒక సమయమున గ్రుద్దినను మనము సహింపవలసినదే! మన శ్రేయోభిలాషియైన వానికి మనపై ఆ హక్కు ఉన్నదని వేమన్న గ్రుద్ది చెప్పెను.

"ఉర్వి వారి కెల్ల నొక్క కంచముఁ బెట్టి
పొత్తు గుడిపి కులము పొలియఁ జేసి
తలను చెయ్యి పెట్టి తగ నమ్మ చెప్పరా"

ఈ ప్రపంచములోని వారందరికిని ఒకే కంచములో కుడువబెట్టి వారిలో నైకమత్యమును కలుగజేయుచు కుల భేదములు కూకటివేళ్లతో పీకి వేయుము. నెత్తిని చేయిపెట్టి ఎప్పటికిని కులభేదమును చూడనని



ప్రమాణము చేసి చెప్పుము - అనెను. ఈ భావము లెంత తీక్ష్ణములో పరికింపనగును.

"పట్టుపట్టరాదు పట్టి విడువరాదు
పట్టెనేని బిగియ పట్టవలయు
పట్టు విడుచుకంటె పడి చచ్చుటే మేలు"

ఏ పనినైనను పూర్వాపరములు ఆలోచింపకుండ పూనుకొనరాదు. పూనుకొనిన గట్టిగా పూనుకొని తుది చూడవలెను. ఆ పూనిన మధ్యలో విడుచుటకంటె ఏ నూతిలోనో గోతిలోనో పడి చచ్చుటే మేలని వేమన్న గట్టిగా చెప్పెను.

మానవుడు ధైర్యసాహసములతో ఏ పనినైనను చేయగలడను విశ్వాసము వేమన్నకున్నది.

"ధనికులకు నొసంగఁ దగదు వేమ"
"రాచ మూక నమ్మరాదురన్న"
"పుట్ట నేమి వాడు గిట్టనేమి"

మొదలగు వాడి తూపు లింకెన్నియో కలవు.

## వేమన ప్రగతి శీల తీవ్ర దృక్పథమునకు ప్రతిబింబములు

"రాతి బొమ్మకేల రంగైన పలువలు
గుళ్లు గోపురములుఁ గుంభములును
కూడు, గుడ్డ తాను కోరునా దేవుడు?"

రాతి విగ్రహమునకు రంగైన పట్టుబట్టలు కట్టి అలంకరించుట యెందులకు? వానికి గుళ్ళెందుకు? గోపురము లెందుకు? కనక కలశము లెందుకు? మీరు పెట్టు కూడు, గుడ్డలను దేవుడు కోరునా? దేవునకు లంచము

లిచ్చి మోక్షమును బడయ గోరుచున్నారా? విచక్షణా దృష్టిని, వివేచనా శక్తిని పెంపొంద జేసికొనుడని వేమన బోధించెను.

" న్యాయ శాస్త్రమరయ నన్యాయ మొనరించు
ధర్మ శాస్త్ర మొసగు దుర్మతంబు
జ్యోతిషంబు జనుల నీతులు తప్పించు "

న్యాయ శాస్త్రము సమాజమున న్యాయము నెలకొల్పుటకు బదులు అన్యాయమును స్థాపించుచున్నది. (న్యాయశాస్త్రములో నెక్కువ ప్రవేశమున్న న్యాయవాదులు పందిని పట్టపేనుగుగను, పట్టపేనుగును పందిగను వాదింతురు. వారికి కావలసినది వాదము గాని సత్య స్థాపన గాదు) ఇక ధర్మశాస్త్రము లరయుదమా, అవి దుష్టమత ధర్మములతో నిండి యున్నవి. (మత ప్రమేయము లేకుండ ధర్మ నిర్ణయమే లేదు.) జ్యోతి శ్శాస్త్రమా, అది మానవుని సృజనాత్మక శక్తిని నాశనముచేయుచున్నది. (ఏలినాటి శని వచ్చుచున్నదని సిద్ధాంతి చెప్పిన, అదిరాక పూర్వమే మానవుడు మానసిక బాధతో నిజమైన శనిలో పడును.) ఈ విధముగా న్యాయశాస్త్రము, ధర్మశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము మానవుననకు మేలుకంటె కీడే ఎక్కువగా చేయుచున్నవని వేమన్న అభిప్రాయము.

ప్రజలు వివేచనా పరులై, జీవింపవలె నని రామాయణమున నొక సందర్భమును వారికి జ్ఞప్తికి దెచ్చిన ఈ పద్యము ఎంత భావోజ్జ్వలమో చూడ నగును.

" అగ్ని బాణమునను నంబుధింకినపుడ
రాముడవల కేగ లావు మఱచె
వరుస కొండ్ల మోసి వారిధేటికి గట్టె ? "

రావణుని వధించుటకై రాముడు వానరసైన్యమును కూర్చుకొనెను. వారు లంకలో ప్రవేశింపవలెను. దాటుటకు సాధ్యము కాని విధమున సముద్రము ఉప్పొంగుచుండెను. అంత రామునకు కోపము వచ్చెను. వెంటనే అగ్ని బాణము ప్రయోగించి అంబుధింకునట్లు చేసెను. అంత శక్తి నంపన్నుడైన రాముడు సముద్రమును దాటి అప్పుడే అవతలకు పోవచ్చును కదా? అట్లుచేయక " వరుస కొండలు తెచ్చి వారిధేటికి కట్టె? " అని వేమన్న ప్రశ్నించుచున్నాడు ఇయ్యెడ.



" జీవి తొలగు వెనుక జీవ వస్తువు లేల ? "
" బడుగునకు నొసంగ బాగు వేమ "
" శ్రమములోన నుండు సర్వంబు "?

మొదలగు మరికొన్ని పద్యములు కానవగును.

నిత్య జీవితపు నెయ్యపు పల్కులు

" అనువుగాని చోట నధికుల మనరాదు
కొంచెముండు టెల్ల గొదువ గాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా ? "

తనకు సరిపోనిచోట తాను అధికుడనని చెప్పుకొనరాదు. అట్టి చోట కొంచెముగా నుండుటయే మంచిది. దానివలన తన గౌరవమునకు ఏ విధమైన లోటు రాదు. ఎట్లన - అద్దమందు పెద్ద కొండ కొద్దిగా కన బడదా ? అంత మాత్రమున ఆ కొండకు లోటు కలుగుచున్నదా ?

కొండంత భావమును చిన్న పద్యముకురములో చూపిన వేమనార్యుని సంగ్రహ శక్తి నేమని కొనియాడ నగును?

" తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనునులకెల్ల నుండుఁ దప్పు
తప్పు లెన్ను వారు తమ తప్పు లెరుగరు "

లోకములో తప్పులు పట్టువారు చాలమంది కలరు (గుంపులు గుంపులుగా నున్నారు) అందరికి తప్పు లుండును. (తప్పులు చేయని వారే లేరు) కాని ఎవరును తమ తప్పును తాము తెలిసికొనరు. ఎదుటవారి తప్పులు పటుటకు పూర్వము తన తప్పులు దిద్దుకొనవలెనని వేమన్న భావము.

" అల్పుఁ డెపుడుఁ బల్కు నాడంబరముగాను
సజ్జనుండు పలుకుఁ జల్లగాను
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా ?

నీచుడు, ఎప్పుడును డాబుగా మాట్లాడును (లేని గొప్పలు చెప్పుకొనును. మంచివాడు మెల్లగా చల్లగా మాట్లాడును. కంచు ధ్వనించునట్లు విలువగల బంగారము ధ్వనింపదు కదా !

" గంగి గోవుపాలు గంటెఁడైనన జాలుఁ
గడవెఁడైన నేమి ఖరము పాలు
భక్తి గల్గు కూడు పట్టెఁడైనను చాలు "

శ్రేష్ఠమయిన ఆవు పాలు గరిటెఁడైనను చాలును. గాడిద పాలు కడవెడైనప్పటికి ప్రయోజనము లేదు. ఆ విధముగనే ప్రేమతో బెట్టిన అన్నము పట్టెడైనను తృప్తిని కలిగించును.

" ఉప్పుఁ గప్పురంబు నొక్క పోలిక నుండు
జూడఁ జూడ రుచుల జాడ వేరు
పురుషులందుఁ బుణ్య పురుషులు వేరయా !

ఉప్పు కర్పూరము రెండును చూచుటకు ఒకే విధముగా (రంగు తెల్లగా) నుండును. కాని నాలుకపై పెట్టిన వాని రుచులు వేరు వేరుగా తెలియును ఆ విధముగనే మనుష్యులందరును ఒకే విధముగఁ గనబడు



చుండినను మంచివారు వేరుగా నుందురు. వారిని కనుగొనిననే తెలియును. (పరీక్ష సమయములో మంచి చెడ్డలు తెలిసికొందుము.)

" మేడి పండు చూడ మేలిమైయుండును
బొట్ట విచ్చి చూడఁ బురుగు లుండు
బిఱికివాని మతిని బింకమీలాగురా "

మేడి పండు చూచుటకు చక్కగా నుండును. చిదిపి చూచినచో (పొట్ట విచ్చి చూచిన) నిండుగా పురుగులుండును. ఆ విధముగనే డంబము చెప్పుకొనువాడు పైకి గొప్పగా కనబడినను మనస్సున పిఱికి గుణములు ఉండును.

" అనఁగ ననఁగ రాగ మతిశ యిల్లుచునుండు
తినఁగ తినఁగ వేము తియ్యనుండు
సాధనమునఁ బనులు సమకూరు ధరలోన

పాడగా పాడగా రాగము కుదురును. ప్రతిదినమును తినగా వేపాకు రుచించును. ఆ విధముగనే కార్యములు సాధనచేత నెఱవేఱును.

" పదుగు రాడు మాట పాటియై ధరఁ జెల్లు
నొక్కఁ డాడు మాట యెక్క దెందు
నూర కుండు వాని కూరెల్ల నోపదు "

పది మంది యేది చెప్పిన లోకములో నదియే సాగును. ఒక్కని మాట యెందుకు పనికి రాదు. ఎందును కలియక తనకు తానుండు (ఊరకుండు) వానికి ఊరంతయు సరిపడదు.

" కులములోన నొకఁడు గుణవంతుఁ డుండెనా
కులము వెలయు వాని గుణము చేత
వెలయు వనములోన మలయ జంబున్నట్లు "

Acc. 24448 Tel. 1809



కులములో నొకడు మంచి గుణములు కలవాడున్న యెడల వానివలన ఆవంశమంతయు ప్రకాశించును. (కీర్తి వచ్చును) ఎట్లన మంచి గంధపు చెట్టున్న వనము కంతకును విలువవచ్చును గదా!

“ ధనము కూడఁ బెట్టి దానంబు సేయక
తానుఁ దినకఁ లెస్స దాఁచుఁగాక
తేనె టీగ గూర్చి తెరువరి కియ్యదా ? ”

తేనె టీగ కూర్చి పెట్టిన తేనెను దారిని పోవు వారనుభవించినట్లు మనుష్యుడు ధనమును కూడబెట్టి, దానిని తానుఁదినక, ఇతరులకు పెట్టక ఒక మూల దాచి పెట్టిన అది ఇతరుల పాలగును.

“ ఇనుము విఱిగె నేని యినుమారు ముమ్మాఱు
కాఁచి యతుక నేర్చుఁ గమ్మ రీఁడు
మనసు విఱిగె నేని మఱి కూర్పరాదయా !

ఎంత కఠినమైన ఇనుము విఱిగి తునకలైనను కమ్మరీడు రెండుమూడు సార్లు కాల్చి యతుకగలడు. మనస్సు విఱిగిన యెడల మఱల యతికించుటకు ఎవరికి సాధ్యము కాదు.

“ తాామసించి చేయఁదగ దెట్టికార్యంబు
వేగిరింప నదియు విషమమగును
పచ్చికాయఁ దెచ్చి పడవేయ ఫలమౌనె ?

ఎంత ప్రయత్నించినను పచ్చికాయను పండుచేయ లేము. పండుకాక పోవుటటుండ అది క్రుళ్లిపోవును. ఆ విధముగనే ఏపనినైనను తొందర పడి చేసిన ఆ పని చెడుటయే కాక నష్టము కల్గును.



“ అల్ప బుద్ధివాని కధికార మిచ్చిన
దొడ్డవారి నెల్లఁ దొలఁగఁగొట్టు
చెప్పుఁ దినెడి కుక్క చెఱకు తీపెఱుగునా ? ”

చెప్పు తినుట కలవాటు పడిన కుక్కకు చెఱకు నందలి మాధుర్యము తెలియనట్లు నీచున కధికార మిచ్చిన గొప్పవారి యందలి మంచి తనమును తెలిసికొన నేరక, వారిని తన వద్దనుండి తఱిమి వేయును.

“ నీళ్ల లోని మొసలి నిగిడి యేనుగుఁ బట్టు
బైటఁ గుక్కచేత భంగపడును
స్థాన బలిమి కాని తన బల్మి కాదయా ”

మొసలి నీళ్లలో నున్నపుడు ప్రబలమైన ఏనుఁగు నైనను పట్టుకొన గలుగును. అదే నేలమీదికి వచ్చిన సామాన్య జంతువైన కుక్క చేతకూడ బాధ పడును (అవమానము పొందును) ఆ విధముగనే మనుష్యునకును తానున్న చోటున బలమెక్కువగా నుండును. అది స్థాన బలమే కాని తనకుండు నట్టి శక్తి కాదు.

“ తల్లి దండ్రులందు దయలేని పుత్రుండు
పుట్ట నేమి వాఁడు గిట్ట నేమి
పుట్ట లోనఁ జెదలు పుట్ట వా, గిట్టవా ? ”

పుట్టలలోఁ జెదలు పుట్టినను చచ్చినను వాని వలన ప్రయోజనము లేనట్లు కని, పెంచిన తలిదండ్రుల మీద దయలేని కొడుకుండినను లేకున్నను ఒక్కటే. ఎందుకు లాభము లేదు.

Tel.